SAMAYAM
epaper.samayamdaily.net APTEL/2006/18267
# సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక
**విలేకరులు కావలెను**
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.
ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 సంచిక : 298 | ఎడిటర్ : విక్రం కుమార్ | ఆదివారం 06, జులై 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5

# అర్జెంటీనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీ..



## ప్రవాస భారతీయుల ఆత్మీయ స్వాగతం

- అర్జెంటీనా పర్యటనకు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ
- బ్యూనస్ ఎయిర్స్‌లో ప్రవాస భారతీయుల ఘన స్వాగతం
- 'మోదీ-మోదీ' నినాదాలతో హోరెత్తించిన హోటల్ ప్రాంగణం
- 57 ఏళ్ల తర్వాత అర్జెంటీనాకు వెళ్లిన భారత ప్రధాని

**జులై 05, సమయం న్యూస్ :** అర్జెంటీనా పర్యటనకు వెళ్లిన భారత ప్రధాని నరేంద్ర మోదీకి అక్కడ ఘన స్వాగతం లభించింది. బ్యూనస్ ఎయిర్స్‌లోని అల్వియర్ ప్యాలెస్ హోటల్‌కు చేరుకున్న ఆయనకు అక్కడి ప్రవాస భారతీయులు 'మోదీమోదీ', 'జై హింద్', 'భారత్ మాతా కీ జై' నినాదాలతో బ్రహ్మరథం పట్టారు. దీంతో హోటల్ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

తరువాయి 2లో



2లో

## అమరావతికి మరో 20 వేల ఎకరాలు

- సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్
- సీఎం చంద్రబాబు నివాసంలో ముగిసిన సీఆర్డీఏ 50వ సమావేశం
- రాజధానిలో అదనంగా 20,494 ఎకరాల భూ సమీకరణకు ఆమోదం
- హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్లకు ఆర్ఎఫ్‌పీ పిలిచేందుకు గ్రీన్ సిగ్నల్
- నగరంలో నాలుగు కొత్త కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి ఓకే
- నిర్మాణ పనుల కోసం ఇసుక డ్రెడ్జింగ్‌కు సీఆర్డీఏకు అనుమతి
- గోపీచంద్ అకాడెమీ, ఎమ్మెస్కే ప్రసాద్ అకాడెమీ సహా 16 సంస్థలకు భూ కేటాయింపులు

## టీడీపీ కార్యకర్తకు క్యాన్సర్...
# వీడియో కాల్ మాట్లాడిన సీఎం

- క్యాన్సర్‌తో బాధపడుతున్న టీడీపీ కార్యకర్త ఆకుల కృష్ణ
- చంద్రబాబుతో మాట్లాడాలన్న తన కోరిక వెల్లడి
- విషయం తెలుసుకొని స్వయంగా వీడియో కాల్ చేసిన సీఎం
- కృష్ణ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన ముఖ్యమంత్రి
- అన్ని విధాలా అండగా ఉంటానని కుటుంబానికి భరోసా
- సీఎం ఫోన్‌తో సంతోషం వ్యక్తం చేసిన కార్యకర్త

**జులై 05, సమయం న్యూస్ , అమరావతి :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తన పార్టీకి చెందిన ఓ కార్యకర్త పట్ల మానవత్వం చాటుకున్నారు. క్యాన్సర్‌తో పోరాడుతూ తీవ్ర అనారోగ్యంతో ఉన్న అభిమానికి స్వయంగా వీడియో కాల్ చేసి పరామర్శించి, ఆయన చివరి కోరికను నెరవేర్చారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలోని

తరువాయి 2లో





2లో

## అలాంటి వారిని
# వదిలిపెట్టే ప్రసక్తే లేదు..


- సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ వార్నింగ్
- చిన్నారులపై లైంగిక దాడుల నివారణపై హైదరాబాద్‌లో సదస్సు
- మహిళలు, పిల్లల భద్రతకే తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్న సీఎం
- నేరస్థులను కఠినంగా శిక్షిస్తామని, ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరిక
- భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు పూర్తి అండగా నిలుస్తున్నామని వెల్లడి

# ఎదురుచూపుల్లో.. 8.9 లక్షల మంది




- సాదాబైనామా కొలిక్కి వచ్చేనా?
- రెవెన్యూ సదస్సుల్లో 40 శాతం దరఖాస్తులు ఇవే
- భూభారతి చట్టంలో పలు సెక్షన్లు చేర్చిన ప్రభుత్వం
- క్రమబద్ధీకరిస్తే 20 లక్షల ఎకరాలకుపైగా పట్టాలు
- న్యాయస్థానంలో కేసు.. ఉత్తర్వుల కోసం రెవెన్యూశాఖ నిరీక్షణ

2లో



## భాగ్యనగరాన్ని ముంచెత్తిన భారీ వర్షం..
# రోడ్లన్నీ జలమయం..

- హైదరాబాద్ నగరంలో పలుచోట్ల కుండపోత వర్షం
- బేగంబజార్, కోఠి, ఖైరతాబాద్ సహా ప్రధాన ప్రాంతాలు జలమయం
- రోడ్లపై నీరు చేరడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు
- పలు ముఖ్యమైన రహదారులపై నిలిచిపోయిన ట్రాఫిక్
- పనులపై బయటకు వెళ్లిన ప్రజలు తీవ్ర అవస్థలు

2లో

## నిఫా వైరస్ కలకలం.. టీనేజ్ అమ్మాయి మృతి

- కేరళలో మళ్లీ విజృంభించిన నిఫా వైరస్

2లో

# అర్జెంటీనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీ..
# ప్రవాస భారతీయుల ఆత్మీయ స్వాగతం

(మొదటిపేజీ తరువాయి)

భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా ప్రవాసులు సంప్రదాయ శాస్త్రీయ నృత్య ప్రదర్శనతో ప్రధానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోదీ అక్కడి వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. చాలా మంది ఆయన నుంచి ఆటోగ్రాఫ్‌లు అందుకుని తమ సంతోషాన్ని పంచుకున్నారు. అంతకుముందు ఎజీజా అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగిన మోదీకి అర్జెంటీనా ప్రభుత్వం లాంఛనప్రాయ స్వాగతం పలికింది. ఈ పర్యటనకు చారిత్రక ప్రాధాన్యం ఉంది. దాదాపు 57 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత ఒక భారత ప్రధాని అర్జెంటీనాలో ద్వైపాక్షిక పర్యటన చేపట్టడం ఇదే తొలిసారి. “అర్జెంటీనాతో సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో బ్యూనస్ ఎయిర్స్‌లో అడుగుపెట్టాను. అధ్యక్షుడు జేవియర్ మిలీతో సమావేశమై, విస్తృతంగా చర్చలు జరపడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను” అని ప్రధాని మోదీ తన అధికారిక ‘ఎక్స్’ (ట్విట్టర్) ఖాతాలో పేర్కొన్నారు. రెండు రోజుల ఈ పర్యటనలో భాగంగా మోదీ అర్జెంటీనా జాతీయ నేత జనరల్ జోస్ డి శాన్ మార్టిన్ విగ్రహానికి నివాళులర్పిస్తారు. అనంతరం అధ్యక్షుడు మిలీతో ప్రతినిధి స్థాయి చర్చలు జరుపుతారు. 2019లో భారత్‌అర్జెంటీనా సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి చేరాయి. వాణిజ్యం, రక్షణ, వ్యవసాయం, గ్రీన్ ఎనర్జీ వంటి పలు కీలక రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారం కొనసాగుతోంది.

# ఎదురుచూపుల్లో.. 8.9 లక్షల మంది..

హైదరాబాద్: తెల్లకాగితాలపై చేసుకున్న భూ కొనుగోలు ఒప్పందాల (సాదాబైనామాల)ను క్రమబద్ధీకరించాలంటూ సామాన్యుల నుంచి పెద్దఎత్తున డిమాండ్ ఉంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల్లో 40 శాతం వీటిపైనే ఉన్నాయి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 8.90 లక్షల మంది దరఖాస్తు చేసుకుని ఉన్నారు. కొత్త రెవెన్యూ చట్టం భూభారతిలో క్రమబద్ధీకరణకు పలు సెక్షన్లను చేర్చడంతో బాధితులు ఆశతో ఎదురుచూస్తున్నారు.

**2016లో తొలిసారి..**

రాష్ట్రంలో 2016లో తొలిసారి సాదాబైనామాల క్రమబద్ధీకరణ చేపట్టారు. 2014 జూన్‌కు ముందు జరిగిన ఒప్పందాలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. 11.19 లక్షల మంది రైతులు దరఖాస్తు చేయగా 6.18 లక్షల మందిని అర్హులుగా గుర్తించి పట్టాలు పంపిణీ చేశారు. 2020లో మరోసారి ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఆ ఏడాది అక్టోబరు 12 నుంచి 30 వరకు ఇచ్చిన గడువులో 2.24 లక్షల దరఖాస్తులు వచ్చాయి. గడువును నవంబరు 10 వరకు పొడిగించగా 6.66 లక్షలు వచ్చాయి. మొత్తం 8.90 లక్షల మంది దరఖాస్తుదారులు దాదాపు 20 లక్షల ఎకరాల క్రమబద్ధీకరణకు ఎదురుచూస్తున్నారు.

**భారీగా తిరస్కరణ..**

గత ప్రభుత్వ హయాంలో అందిన సాదాబైనామా దరఖాస్తులన్నీ రెవెన్యూశాఖకు చెందిన ఆన్‌లైన్‌లో ఉన్నాయా లేదా అనే సందేహాలు తలెత్తుతున్నాయి. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా గతంలో ఒక దఫా దరఖాస్తుల పరిశీలన చేపట్టారు. అదే సమయంలో దరఖాస్తులేవీ పెండింగ్‌లో ఉండొద్దంటూ ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాలతో కొన్ని జిల్లాల కలెక్టర్లు ఎడాపెడా ఆన్‌లైన్‌లో తిరస్కరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 22,509 దరఖాస్తులు రాగా 12,947 తిరస్కరించారు. మహబూబాబాద్‌లో 37,129కి 20,792, నిజామాబాద్‌లో 10,122కి 9,504, వనపర్తిలో 3,654కి 3,408, నల్గొండలో 14,409కి 14,166, సంగారెడ్డిలో 3,669కి 2,726 దరఖాస్తులను తిరస్కరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 5,842 అందగా అన్నింటినీ తిరస్కరించారు. ప్రస్తుతం ఈ రైతుల్లో చాలా మంది తాజాగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసి ప్రభుత్వ నిర్ణయానికి ఎదురుచూస్తున్నారు.

# భాగ్యనగరాన్ని ముంచెత్తిన భారీ వర్షం..
## రోడ్లన్నీ జలమయం

భాగ్యనగరంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఆకస్మికంగా కురిసిన కుండపోత వర్షానికి నగరంలోని పలు ప్రధాన ప్రాంతాలు జలమయమయ్యాయి. కార్యాలయాలు, ఇతర పనుల నుంచి ఇళ్లకు తిరిగి వెళ్లే నగరవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరంలోని కోఠి, బేగంబజార్, అబిడ్స్, సుల్తాన్ బజార్, బషీర్ బాగ్, నాంపల్లి, హిమాయత్ నగర్, నారాయణ గూడ, లక్డీకాపుల్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్ వంటి కీలక ప్రాంతాల్లో రహదారులు నీటితో నిండిపోయాయి. రోడ్లన్నీ చెరువులను తలపించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. వర్షం కారణంగా వాహనదారులు, పాదచారులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోయి అవస్థలు పడ్డారు.

# నిఫా వైరస్ కలకలం.. టీనేజ్ అమ్మాయి మృతి

* **మలప్పురంలో 18 ఏళ్ల యువతి మృతి**
* **మృతురాలికి చికిత్స అందించిన 43 మంది వైద్య సిబ్బందికి క్వారంటైన్**




కేరళలో ప్రాణాంతక నిఫా వైరస్ మళ్లీ కలకలం రేపుతోంది. ఈ వైరస్ కారణంగా ఓ యువతి మృతి చెందింది. మరొకరు చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో, రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు కీలక జిల్లాల్లో హైఅలర్ట్ ప్రకటించింది. వివరాల్లోకి వెళితే, మలప్పురం జిల్లాకు చెందిన 18 ఏళ్ల ఇంటర్ విద్యార్థిని నిఫా బారిన పడి జులై 1న ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందింది. తీవ్రమైన జ్వరం, వాంతులతో బాధపడుతున్న ఆమెను కొట్టక్కల్‌లోని ఆసుపత్రికి తీసుకురాగా, అప్పటికే బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇదే సమయంలో, పాలక్కాడ్‌కు చెందిన 39 ఏళ్ల మహిళ కూడా ఇదే వైరస్‌తో బాధపడుతున్నట్లు తేలింది. వీరిద్దరి నమూనాలను పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపగా, నిఫా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ఈ పరిణామంతో కేరళ ఆరోగ్య శాఖ వెంటనే రంగంలోకి దిగింది. ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్.. కోజికోడ్, మలప్పురం, పాలక్కాడ్ జిల్లాల్లో హైఅలర్ట్ జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ముందుజాగ్రత్త చర్యగా, మరణించిన యువతికి చికిత్స అందించిన 43 మంది ఆరోగ్య సిబ్బందిని క్వారంటైన్‌లో ఉంచారు. నిఫా అనేది జంతువుల నుంచి, ముఖ్యంగా గబ్బిలాలు, పందుల ద్వారా మనుషులకు వ్యాపించే ఒక వైరల్ వ్యాధి. ఇది సోకిన వారిలో తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులతో పాటు మెదడువాపు (ఎన్‌సెఫలైటిస్) లేదా తీవ్ర శ్వాసకోశ సమస్యలకు దారితీస్తుంది. దీనికి నిర్దిష్టమైన చికిత్స లేకపోవడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిని అత్యంత ప్రమాదకరమైన వ్యాధుల్లో ఒకటిగా పరిగణిస్తోంది.

# అమరావతికి మరో 20 వేల ఎకరాలు

రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. రాజధాని పరిధిలో అదనంగా 20 వేల ఎకరాలకు పైగా భూమిని సమీకరించేందుకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) అథారిటీ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని నివాసంలో జరిగిన 50వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో మొత్తం 7 ప్రధాన అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేశారు. ఇందులో భాగంగా అమరావతి, తుళ్లూరు మండలాల్లోని ఏడు గ్రామాల్లో కలిపి మొత్తం 20,494 ఎకరాల భూమిని సమీకరించాలన్న ప్రతిపాదనకు అథారిటీ పచ్చజెండా ఊపింది. దీంతో పాటు, రాజధానిలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టించేందుకు మరికొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. మందడం, రాయపూడి, పిచుకలపాలెం వంటి ప్రాంతాల్లో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్లు, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఆసక్తి వ్యక్తీకరణ (ఆర్ఎఫ్‌పీ) పిలిచేందుకు అనుమతించారు. అంతేకాకుండా, అమరావతిలో నిర్మించనున్న ఫైవ్‌స్టార్ హోటళ్లకు సమీపంలో నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్లను నిర్మించే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. రాజధాని నిర్మాణ పనులకు ఇసుక కొరత లేకుండా చూసేందుకు, ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుకను తవ్వుకునేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చారు. రానున్న రెండేళ్లలో నిర్మాణాలకు 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరమవుతుందని అధికారులు అంచనా వేశారు. కేబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు సీబీఐ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీ, ఎమ్మెస్కే ప్రసాద్ క్రికెట్ అకాడెమీ, కిమ్స్ హాస్పిటల్ సహా 16 ప్రముఖ సంస్థలకు 65 ఎకరాల భూమిని కేటాయించేందుకు కూడా సీఆర్డీఏ అంగీకరించింది. వీటితో పాటు రాజధానిలోని ఈ15 రహదారిపై ఆరు లేన్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి, పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు స్మారక చిహ్నాల ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకు కూడా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్తకు క్యాన్సర్...
# వీడియో కాల్ మాట్లాడిన సీఎం చంద్రబాబు

మోరంపూడి జంక్షన్‌కు చెందిన ఆకుల కృష్ణ, మొదటి నుంచి తెలుగుదేశం పార్టీకి వీరాభిమానిగా ఉన్నారు. చంద్రబాబు అంటే ఆయనకు ఎనలేని అభిమానం. అయితే, కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతూ ఆరోగ్యం క్షీణిస్తుండటంతో, జీవితంలో ఒక్కసారైనా చంద్రబాబుతో మాట్లాడాలని తన ఆకాంక్షను వెలిబుచ్చారు. ఈ విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు. ఆకుల కృష్ణకు నేరుగా వీడియో కాల్ చేసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని కృష్ణకు, ఆయన కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. సరిగా మాట్లాడలేని స్థితిలో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి స్వయంగా ఫోన్ చేయడంతో ఆకుల కృష్ణ తీవ్ర ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పుడు తనకు ఎంతో సంతృప్తిగా ఉందని తెలిపారు.

# అలాంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు..
# సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ వార్నింగ్...

చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారికి అత్యంత కఠినమైన శిక్షలు తప్పవని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో శనివారం "లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత" అనే అంశంపై నిర్వహించిన ఒక సదస్సులో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారులపై జరిగే లైంగిక హింసను సమాజంలో ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. బాధితులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. వాటి ద్వారా బాధితులకు పూర్తి భద్రత, సహకారం అందిస్తున్నామని వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రజలు, ముఖ్యంగా యువత సోషల్ మీడియా వాడకం విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ కీలకమైన సదస్సులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, ఇతర ఉన్నత పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# శేషాచలం ఫారెస్ట్ లో 'పుష్ప' సీన్... పోలీసులపై స్మగ్లర్ల దాడి

* **శేషాచలంలో పోలీసులపై ఎర్రచందనం స్మగ్లర్ల ఎదురుదాడి**
* **అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలో చోటుచేసుకున్న ఘటన**
* **తమిళనాడుకు చెందిన స్మగ్లర్ గోవిందన్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు**
* **రూ. 80 లక్షల విలువైన 26 ఎర్రచందనం దుంగలు స్వాధీనం**
* **తప్పించుకున్న మరో 10 మంది కోసం ముమ్మర గాలింపు**
* **స్మగ్లర్ల నుంచి కత్తులు, గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్న అధికారులు**

శేషాచలం అడవుల్లో 'పుష్ప' సినిమా సీన్ కనిపించింది. ఎర్రచందనం స్మగ్లర్లు మరోసారి రెచ్చిపోయారు. అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపైనే ఎదురుదాడికి దిగారు. ఈ ఘటన అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ దాడిలో ఒక స్మగ్లర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు, సుమారు రూ. 80 లక్షల విలువైన ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే, సుండుపల్లి మండలం కావలిపల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎర్రచందనం దుంగలను ఒక డంపింగ్ కేంద్రం నుంచి తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకుని స్మగ్లర్లను పట్టుకునేందుకు ప్రయత్నించారు. అయితే, పోలీసులను చూసిన సుమారు 11 మంది స్మగ్లర్లు, కూలీలు వారిపై కత్తులు, గొడ్డళ్లతో దాడి చేసి తప్పించుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులు ధైర్యంగా వారిని ఎదుర్కొని,



తమిళనాడుకు చెందిన గోవిందన్ అనే స్మగ్లర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన 10 మంది అక్కడి నుంచి పరారయ్యారు. ఈ సందర్భంగా, రూ. 80 లక్షల విలువ చేసే 26 ఎర్రచందనం దుంగలతో పాటు, రెండు కత్తులు, రెండు గొడ్డళ్లను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు ఎస్పీ వెంకటాద్రి తెలిపారు. గోవిందన్‌పై గతంలోనూ ఇలాంటి నాలుగు కేసులు ఉన్నాయని ఆయన వెల్లడించారు. పరారైన స్మగ్లర్ల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. తమిళనాడు నుంచి కొందరు వ్యక్తులు ఈ ప్రాంతంలో స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నట్లు సమాచారం ఉండటంతో గ్రామాల్లో నిఘా పెంచామని పోలీసులు తెలిపారు.

# డాక్టర్లకు మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు మరో శుభవార్త



హైదరాబాద్, జూలై 5 (సమయం న్యూస్) : ఆయుష్ మెడికల్ ఆఫీసర్, ఎంఎన్‌జే హాస్పిటల్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు సంబంధించిన సెలక్షన్ లిస్ట్‌ను శనివారం విడుదల చేసింది. ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టులు 156 ఉండగా, ఎంఎన్‌జేలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 45 ఉన్నాయి. ఈ పోస్టులకు ఎంపికైన వారి వివరాలను బోర్డు శనివారం ప్రకటించింది. ఈ పోస్టుల భర్తీతో ఆయుష్ వైద్య సేవలు మరింత మెరుగు అవుతాయని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆయుష్ వైద్య సేవలను బలోపేతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఆయుష్‌లో ఇటీవలే సుమారు 630 వరకు యోగా ఇన్‌స్ట్రక్టర్లను నియమించామని, మరో 200లకు పైగా పోస్టులకు నోటిఫికేషన్లు ఇచ్చామన్నారు. కేన్సర్ పేషెంట్ల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కేన్సర్ వైద్య సేవలను విస్తరిస్తున్నామని మంత్రి తెలిపారు. కొత్తగా 45 మంది డాక్టర్ల నియామకంతో ఎంఎన్‌జే కేన్సర్ హాస్పిటల్‌లో వైద్య సేవలు మరింత మెరుగు అవుతాయన్నారు. జిల్లాలకు కూడా ప్రభుత్వ కేన్సర్ వైద్య సేవలను విస్తరిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. కొత్త జిల్లాల్లో డిస్ట్రిక్ట్ కేన్సర్ కేవ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో రీజనల్ కేన్సర్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ఈ సెంటర్లు అందుబాటులోకి వచ్చాక, పేషెంట్లు హైదరాబాద్ వరకూ రావాల్సిన అవసరం ఉండదన్నారు. జిల్లా స్థాయిలోనే మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు.




## హైడ్రాకు మరోసారి మొట్టికాయలు వేసిన తెలంగాణ హైకోర్టు

అక్రమ నిర్మాణాలు కూల్చడానికి కూడా ఒక పద్ధతి ఉంటుంది, ఎన్నిసార్లు చెప్పినా మీరు మారరా అంటూ హైడ్రాపై ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు. సున్నం చెరువు వద్ద ఎలాంటి సర్వే నిర్వహించకుండా, నోటీసులు జారీ చేయకుండా, ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించి అక్రమ నిర్మాణాల పేరుతో ఇండ్లు కూల్చుతున్నారని హైకోర్టును ఆశ్రయించిన బాధితులు. ఈ పిటిషన్‌ను విచారిస్తూ అక్రమ నిర్మాణాలు కూల్చడానికి కూడా ఒక పద్ధతి ఉంటుందని, పిటిషనర్లు సమర్పించిన పత్రాల్లో ఎలాంటి తప్పులు లేవని తేల్చి చెప్పిన హైకోర్టు. సున్నం చెరువు పునరుద్ధరణకు అనుమతి కోరుతూ హైకోర్టుకు దరఖాస్తు చేయాలని, అప్పటివరకు సున్నం చెరువు వద్ద ఎలాంటి కూల్చివేతలు చేపట్టొద్దని హైడ్రాకు అదేశాలు జారీ చేసిన హైకోర్టు.

## సీజనల్ వ్యాధులు నియంత్రణపై ఫోకస్: మంత్రి రాజనర్సింహ



డెంగ్యూ, ప్లేట్ లెట్స్ పేరిట దోపిడికి పాల్పడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులపై తీవ్రమైన చర్యలు ఉంటాయని హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. దీనిపై ప్రత్యేకంగా అధికారులు దృష్టి పెట్టాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్‌కు ఆదేశించారు. అమాయకులు, పేద ప్రజలను మోసం చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఆయన సీజనల్ వ్యాధుల నివారణ, నియంత్రణపై హైదరాబాద్ లోని ఆరోగ్య శ్రీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష చేశారు. రాష్ట్రంలో మే నెల నుంచే వర్షాలు ప్రారంభమయ్యాయని, వాతావరణంలో వచ్చిన ఈ మార్పుల వల్ల మే, జూన్ నుంచే అక్కడక్కడ సీజనల్ వ్యాధులు మొదలయ్యాయని అధికారులు మంత్రికి వివరించారు.

**యాంటిలార్వల్ ఆపరేషన్**

గతేడాదితో పోలిస్తే ఈసారి చాలా జిల్లాల్లో డెంగీ కేసులు తక్కువగా నమోదయ్యాయని, గ్రేటర్ హైదరాబాద్‌లో స్వల్పంగా కేసులు పెరిగాయని తెలిపారు. 19 జిల్లాల్లో పది కంటే తక్కువ కేసులు నమోదవగా, మిగిలిన జిల్లాల్లో పదికంటే ఎక్కువ కేసులు నమోదయ్యాయన్నారు. గతేడాదితో పోలిస్తే టైఫాయిడ్ కేసులు చాలా తక్కువగా నమోదయ్యాయన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ కేసులు ఎక్కువగా నమోదవుతున్న జిల్లాలు, గ్రేటర్ హైదరాబాద్‌లో యాంటిలార్వల్ ఆపరేషన్‌ను విస్తృతం చేయాలన్నారు. వ్యాధుల తీవ్రత ఎక్కువగా ఉన్న జీహెచ్‌ఎంసీ జోన్లకు స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణపై కలెక్టర్లతో రివ్యూ చేయాలని హెల్త్ సెక్రటరీకి మంత్రి సూచించారు.

**ప్రతి సోమవారం నివేదిక**

ట్రైబల్ ఏరియాలపై ఎక్కువగా ఫోకస్ చేయాలని, ఐటీడీఏ పీవో లతో సమన్వయం చేసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేసి, ప్రజలకు అవగాహన కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కేసులు ఎక్కువగా నమోదవుతున్న జిల్లాల్లో ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు పర్యటించాలని మంత్రి ఆదేశించారు. సీజనల్ వ్యాధుల బారిన పడిన పేషెంట్లకు చికిత్స అందించేందుకు హాస్పిటళ్లలో అవసరమైన అన్ని వసతులతో సిద్ధంగా ఉండాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అన్ని హాస్పిటల్స్‌లో అవసరమైన అన్నిరకాల మెడిసిన్‌ను అందుబాటులో ఉంచుకోవాలని మంత్రి సూచించారు. సీజనల్ వ్యాధులపై ప్రతి సోమవారం నివేదిక ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవిందర్ నాయక్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్, మెడికల్ కార్పొరేషన్ ఎండీ ఫణీంద్ర రెడ్డి, జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్, పబ్లిక్‌హెల్త్ అడిషనల్ డైరెక్టర్ అమర్ సింగ్ నాయల్, జాయింట్ డైరెక్టర్ శివబాలాజీ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**: కళ్యాణ్ చక్రవర్తి**

క్రీడా ప్రతినిధి హైదరాబాద్ : యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ప్రముఖ వ్యాపారవేత్త కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. శనివారం నేరేడ్మెట్ డివిజన్ యాప్రాల్ మెహర్ బాబాలోని గరుడ బ్యాడ్మింటన్ అకాడమీలో ఏర్పాటుచేసిన అంతర్గత ఇంటర్మీడియట్ బ్యాట్మెంటన్ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా కళ్యాణ్ చక్రవర్తి (బాబి) మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. క్రీడాకారులు క్రీడలతో పాటు శారీరక దారుఢ్యం మానసిక ఉల్లాసం ఉంటుందన్నారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అకాడమీ నిర్వాహకులు వేణు చుక్కల, వెంకట్ లు యువ క్రీడాకారులను అభినందించారు ఈ పోటీలకు కపిల్ దుభే తోపాటు గరుడ అకాడమీ చీఫ్ కోచ్ నరేందర్, అకాడమీ మేనేజర్ రితీష్, రఘు తదితరులు ఉన్నారు

## విద్యార్థులు ఏఐ, రోబోటిక్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



**: బిఆర్ఎస్ విప్,ఎమ్మెల్యే కేపీ వివేకానంద్.**

*** చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో రోబోటిక్,ఏఐ ల్యాబ్ ప్రారంభం.**

కుత్బుల్లాపుర్ జూలై 5 సమయం న్యూస్ : ఈరోజు 126 జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి భగత్ సింగ్ మార్గ్ లో గల చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన రోబోటిక్ ల్యాబ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ.ఐ.)తరగతి గదులను బిఆర్ఎస్ విప్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నేటి విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకొని ఎదగాలని విద్యావిధానంలో వస్తున్న మార్పులక నుగుణంగా రోబోటిక్ విద్య ఎంతో అవసరమన్నారు. విద్యా వ్యవస్థలో రోజురోజుకు పెరుగుతున్న మార్పులకు అనుగుణంగా సాధారణ విద్యతోపాటు, సాంకేతిక విద్య ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముందుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చైతన్య పాఠశాలలో రోబోటిక్,ఏఐ ల్యాబ్ ఏర్పాటు చేయడం పట్ల పాఠశాల యాజమాన్యానికి అయన అభినందనలు తెలిపారు. రోబోటిక్ ద్వారా సులభతరంగా పాఠ్యాంశాలు విద్యార్థులు అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా విద్యాధికారిణి ఐ.విజయకుమారి, కార్పొరేటర్ జగన్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు, చైతన్య విద్యాసంస్థల చైర్మన్, కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి, ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జె.నాగరాజు, కోశాధికారి పరుశురాం గౌడ్, వివిధ ట్రస్మా కే. శ్రీనివాస్ చారి, నర్సిరెడ్డి, శ్రీకాంత్, సుశీల్ కుమార్, కాశిరెడ్డి, సుబ్రహ్మణ్యం, షోయబ్, అంజన్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, ధన్ సాగర్ తో పాటు వివిధ పాటల కరస్పాండెంట్ లు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం మాస్టర్ ప్లాన్ పై మంత్రి సీతక్క సమీక్ష



మేడారం మాస్టర్ ప్లాన్‌పై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. సమ్మక్క సారలమ్మ జాతర పూజారుల సలహా, సూచనలతో మేడారంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆదివాసీల విశ్వాసాలు, సమ్మక్క సారలమ్మ జీవిత గాథలను ప్రతిబింబించేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మేడారం మాస్టర్ ప్లాన్‌లోని ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో ఆదివాసీల సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉండాలని చెప్పారు. పూజారుల ఆమోదం మేరకు సమ్మక్క సారలమ్మ గద్దెలు, ఎంట్రన్స్, క్యూలైన్ల డిజైన్ ఉండాలని సూచించారు. గిరిజన సంక్షేమ సాంస్కృతిక శాఖ పరిశోధన గ్రంథాల ఆధారంగా డిజైన్ చేయాలన్నారు. వచ్చే మేడారం జాతర వరకు మేడారం మాస్టర్ ప్లాన్ లోని ఫస్ట్ ఫేస్ పూర్తి చేస్తామని చెప్పారు. ఇదిలా ఉంటే మాస్టర్ ప్లాన్‌కు ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిధులు విడుదల చేసిన సంగతి తెలిసిందే.




## ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి

**: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జులై 5 (సమయం న్యూస్) :పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనందరిదని మొక్కలు నాటి పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. వనమహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు శనివారం నిర్మల్ పట్టణంలోని దివ్య నగర్ పార్కులో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులు, మహిళలు, కాలనీ వాసులతో కలిసి జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరిది బాధ్యతగా మొక్కలు నాటడమే కాదు, వాటిని రక్షించడంలోకూడా ప్రతి ఒక్కరు చొరవ చూపాలని పేర్కొన్నారు. మొక్కల సంరక్షణ కోసం ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని, క్రమం తప్పకుండా నీరు పోయాలని, అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం భాగ్యనగర్, శాంతినగర్ ప్రాంతాల్లోని పార్కులను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఉపయోగించని పార్కులను అభివృద్ధి చేసి పచ్చదనాన్ని పెంపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి పి. రామారావు, నిర్మల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, బైంసా మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్, మెప్మా పీడీ సుభాష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ కార్మికులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ, రెవెన్యూ భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



*** జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..**

మెదక్ జులై 5 (సమయం న్యూస్) :శనివారం కలెక్టరేట్ కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ నగేష్ డీఎఫ్ఓ జోజి, ఆర్డీవోలు రమాదేవి, మహిపాల్ రెడ్డి, జై చంద్రారెడ్డి, సంబంధిత తాసిల్దారులతో టెలికాన్ఫరెన్స్ ఏర్పాటుచేసి ఫారెస్ట్ రెవెన్యూ భూ సమస్యలపై చర్చించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ అటవీ, రెవెన్యూ రికార్డుల ప్రకారం భూ సమస్యలను రికాన్సిలేషన్ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదే శించారు. అటవీ భూములు, రెవెన్యూ భూములకు సంబంధించి అధికారులు జాయింట్ తనికి చేసి రిపోర్ట్ ఇవ్వాలన్నారు. మండలాల వారీగా అసైన్మెంట్ రిజిస్టర్ వెరిఫై చేసి, పూర్తి స్తాయిలో తనిఖీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో , ఏడి సర్వే ల్యాండ్ , ఫారెస్ట్ రేంజ్ అధికారులు, తాసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థిని, విద్యార్థులకు మెగా జాబ్ మేళా



ఆదిలాబాద్ జులై5(సమయం న్యూస్): జిల్లాలో జూలై 11న శుక్ర వారం రోజున Software రంగంలో ఉద్యోగ మేళా జిల్లాలో హెచ్ సి ఎల్ వారు నిర్వహిస్తున్న టెక్ భీ ప్రోగ్రామ్ కొరకు 2024, 2025* సంవత్సరం MPC,MEC,CEC/BIPC ఒకేషనల్ కోర్సు లో కంప్యూటర్ ఇంటర్ పూర్తి చేసుకున్న వారు జూలై 11 న శుక్రవారం రోజున ఉదయం 9 గంటలకు *తెలంగాణ గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాల బాలుర ఆదిలాబాద్ లో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ రాజార్షి షా తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో గతంలో 40 కి పైగా విద్యార్థులు హెచ్ సి ఎల్ టెక్ లో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా స్థిరపడ్డారు. ఈ నేపథ్యంలో జూలై 11న జిల్లా లోని అర్హత ,ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు జిల్లా ఇంటర్ విద్యాధికారి జాదవ్ గణేష్ కుమార్ , హెచ్ సి ఎల్ ప్రతినిధి రాజేష్ కుమార్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ మరియు ప్రవేట్ కళాశాలలో ఎం పీ సి, ఎం ఈ సి కంప్యూటర్ లో 75% ఓవరాల్ గాను, 60% గణితంలో మార్కులు పొందిన అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు సంబంధిత ధ్రువీకర పత్రాలను తీసుకొని రావాలన్నారు.

(1)పదో తరగతి పాస్ సర్టిఫికెట్ నకలు,
(2) ఇంటర్మీడియట్ 2025 సర్టిఫికెట్ జిరాక్స్
(3) ఆధార్ కార్డు జిరాక్స్
(4) ఆండ్రాయిడ్ మొబైల్ తో జాబ్ మేళా నిర్వహణ ప్రదేశానికి హాజరుకావాలని కోరారు.

పూర్తి వివరాలకు ఈ క్రింది హెచ్. సి. ఎల్. ప్రతినిది సెల్ఫోన్ నెంబర్ ను 8074065803 /7981834205 సంప్రదించాలని పేర్కొన్నారు.

# కబ్జాకు ప్రయత్నిస్తే కటకటాలే!

* 'ఎక్స్ ట్రా'లు చేస్తే ఊచలు లెక్కబెట్టాల్సిందే
* 'ఎక్స్ టార్షన్'కు ఇక జైలే గతి
* 'సివిల్' అంటూ గతంలో తప్పించుకున్న పోలీసులు
* ఎస్పీ అఖిల్ మహాజన్ వచ్చాక మారిన పరిస్థితులు
* సామాన్య ప్రజల్లో హర్షాతిరేకాలు



'సార్ మా భూమిని గూండాలు కబ్జా చేశారు. నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మేం పేదోళ్లం. మాకు న్యాయం చేయండి' అంటూ గతంలో ఎవరైనా పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేస్తే.. 'ఇది సివిల్ కేసు. కోర్టుకు వెళ్లి తేల్చుకోండి. ఇందులో మేమేం చేయలేం' అంటూ పోలీసులు తప్పించుకునేవాళ్లు. కొందరు తమను బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బుల కోసం బెదిరిస్తున్నారని కంప్లయింట్ ఇస్తే.. 'మమ్మల్నేం చేయమంటారు' అని జవాబిచ్చేవారు. రౌడీల బెదిరింపులపై సమాచారమిచ్చినా లైట్ తీసుకునేవారు. కానీ ఆదిలాబాద్ ఎస్పీగా అఖిల్ మహాజన్ వచ్చాక పరిస్థితి మారింది. ఆయన ఆదేశాలతో పోలీసులు యాక్టివ్ అయ్యారు. సివిల్ కేసులు అని తప్పించుకోకుండా సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. అన్నీ పరిశీలించి.. అక్రమార్కులపై కేసులు నమోదు చేసి కటకటాల వెనక్కి పంపుతున్నారు. దీంతో సామాన్య ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

**'రియల్'.. గుభేల్!**

మొన్నటి వరకు కబ్జాల పర్వం కొనసాగించిన 'రియల్' అక్రమార్కుల ఇష్టారాజ్యానికి అఖిల్ మహాజన్ వచ్చాక బ్రేక్ పడింది. ప్రభుత్వ, ప్రైవేటు భూముల కబ్జా చేస్తున్న, అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్న కొంత మందిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడంతో రియల్ ఎస్టేట్ లో అక్రమాలు చేసి కోట్లు సంపాదించిన వారి గుండెలు ఇప్పుడు గుభేల్ మంటున్నాయి. 2010లో ఖానాపూర్ శివారులో అటవీ భూమిని ప్లాట్లుగా చేసి విక్రయించిన కేసులో బీజేపీకి చెందిన ఓ కీలక నేతపై ఇటీవల పోలీసులు కేసు నమోదు చేసి కటకటాల వెనక్కి పంపారు. అంతేకాకుండా 'రియల్' మోసం కేసులో ఓ బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతను సైతం అరెస్ట్ చేశారు. మున్సిపాలిటీ ల్యాండ్ ను ఫేక్ నంబర్ తో రిజిస్ట్రేషన్ చేసి అమ్మేందుకు ప్రయత్నించిన వ్యక్తిపై సైతం ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రభుత్వ స్థలాలు ఇప్పిస్తానని, ప్లాట్లు అమ్ముతానని చెబుతూ మోసం చేస్తున్న నిర్మల్ జిల్లా ఖానాపూర్ కోర్టులో విధులు నిర్వహిస్తున్న ఓ వ్యక్తిపై సైతం కేసు నమోదు చేశారు. అంతేకాకుండా ఓ దుకాణాన్ని అద్దెకు తీసుకొని.. మున్సిపాలిటీ నుంచి నంబర్ తీసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారిని సైతం జైలు ఊచలు లెక్కబెట్టేలా చేశారు. దీంతో ఇన్నాళ్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించిన రియల్ ఎస్టేట్ అక్రమార్కులు ఇప్పుడు సైలెంట్ అయ్యారు.

*** 'ఎక్స్ టార్షన్' చేస్తే అంతే సంగతులు..**

వివిధ కారణాలు చూపెట్టి, బెదిరింపులకు గురి చేస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్న వ్యక్తులపైనా ఎస్పీ ప్రత్యేక దృష్టి పెట్టారు. ఫిర్యాదులు రాగానే.. అన్ని పరిశీలించి నిజమని తేలితే వెంటనే ఎక్స్ టార్షన్ చేసిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఓ స్కూల్ యాజమాన్యాన్ని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన కొందరు యువకులపై కేసులు నమోదు చేశారు. అంతేకాకుండా తమను డబ్బుల కోసం బెదిరిస్తున్నారని వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఇప్పటి వరకు ఏడెనిమిది మంది విలేకరులపై ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారు. పలువురిని రిమాండ్ కు తరలించారు. పశువుల వాహనాలను ఆపి చంపుతానని బెదిరిస్తూ డబ్బులు వసూలు చేసిన ఆదిలాబాద్ పట్టణానికి చెందిన వ్యక్తిని అరెస్ట్ చేశారు. వడ్డీల పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్న వారిని సైతం గుర్తించి కేసులు నమోదు చేస్తున్నారు.

**రౌడీయిజంపై ఉక్కుపాదం**

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు అఖిల్ మహాజన్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకోసం ముందుగా రౌడీయిజంపై ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా సోషల్ మీడియాపై స్పెషల్ నజర్ పెట్టారు. కత్తులు, కటార్లు, తల్వార్లతో రీల్స్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిని గుర్తించి కటకటాల వెనక్కి పంపారు. అంతేకాకుండా జిల్లా కేంద్రంలో రౌడీషీటర్లతో రౌడీ మేళా సమావేశం నిర్వహించి వార్నింగ్ ఇచ్చారు. జనాలను బెదిరించడం, డబ్బులు వసూలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఎక్స్ ట్రాలు చేస్తే ఊరుకునేది లేదని, ప్రవర్తన మార్చుకోకపోతే పీడీ యాక్ట్ లు సైతం నమోదు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు.


**వివిధ కేసులు సైతం..**

ఎస్పీ నేతృత్వంలో జిల్లా పోలీసులు అనేక కేసులను ఛేదించారు. ఇచ్చోడ మండలంలో జరిగిన ఫేక్ సర్టిఫికెట్ స్కామ్ ను సైతం వెలుగులోకి తీసుకొచ్చారు. పదివేలకు ఓ బాలికను విక్రయించిన కేసును సైతం ఛేదించారు. రేషన్ బియ్యాన్ని 25 కిలోల బ్యాగుల్లో ప్యాక్ చేసి ప్రైవేట్ దుకాణాల్లో విక్రయిస్తుండగా, దాడి చేసి పట్టుకున్నారు. వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లు బిగించి శబ్ద కాలుష్యం చేస్తుండగా.. అలాంటి సైలెన్సర్లను తొలగించి వాటిని నాశనం చేశారు. అంతర్రాష్ట్ర ఆటోల దొంగల ముఠాను సైతం అదుపులోకి తీసుకున్నారు.

**అనేక కార్యక్రమాలు**

శాంతిభద్రతల పరిరక్షణకు ఎస్పీ అన్ని అంశాలపైనా దృష్టి పెడుతున్నారు. సైబర్ క్రైమ్స్ ను నియంత్రించేలా అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి సోమవారం ఎస్పీ ఆఫీసులో ప్రజాఫిర్యాదుల విభాగం నిర్వహించి వందలాది మంది నుంచి కంప్లయింట్స్ స్వీకరిస్తున్నారు. వాటికి పరిష్కారం చూపేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, ప్రతి చిన్నారి పాఠశాలకు వెళ్లేలా కృషి చేస్తున్నారు. మత్తు వల్ల జరిగే దుష్పరిణామాలపైఅవగాహన కలిగేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 5కే రన్ సైతం నిర్వహించారు. వర్షాకాలంలో ఆదిలాబాద్ జిల్లాలో వరదలు వస్తే ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ముందుజాగ్రత్తగా 20 మందితో డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ను ఏర్పాటు చేసి వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. యువతులు, మహిళలు, చిన్నారుల భద్రత కోసం 'అభయ మై ట్యాక్సీ ఇన్ సేఫ్' అనే కార్యక్రమాన్ని చేపట్టి.. డ్రైవర్ల వివరాలు ఈజీగా తెలిసేలా మూడువేలకు పైగా ఆటోలను ఇందులో రిజిస్ట్రేషన్ చేయించారు. గిరిజన, మారుమూల గ్రామాల్లో 'పోలీసులు మీ కోసం' పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఫిరోజ్ ఖాన్
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, 9640466464



## ఆకస్మిక గుండెపోటు మరణాలకు ఏఐతో చెక్

* అమెరికా పరిశోధకుల కీలక ఆవిష్కరణ
* ఆకస్మిక గుండె మరణాలను పసిగట్టే కొత్త ఏఐ మోడల్
* ఎంఆర్ఐ స్కాన్లు, ఆరోగ్య రికార్డులతో రిస్క్ అంచనా
* ప్రస్తుత విధానాల కన్నా అత్యంత కచ్చితమైన ఫలితాలు
* యువతలో గుండెపోటుకు కారణమయ్యే జబ్బు గుర్తింపులో కీలకం
* ప్రాణాపాయం నుంచి ఎంతోమందిని కాపాడే అవకాశం

హైదరాబాద్ జులై5 (సమయం న్యూస్) :ఆరోగ్యంగా ఉన్న యువత హఠాత్తుగా గుండె ఆగిపోయి ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి ఆకస్మిక మరణాలను ముందే పసిగట్టి, ప్రాణాలను కాపాడేందుకు అమెరికా పరిశోధకులు ఒక విప్లవాత్మక కృత్రిమ మేధ (AI) మోడల్‌ను అభివృద్ధి చేశారు. ప్రస్తుతం వాడుకలో ఉన్న వైద్య మార్గదర్శకాల కన్నా ఇది ఎంతో కచ్చితమైన ఫలితాలను అందిస్తూ వైద్య రంగంలో కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. జాన్స్ హాప్‌కిన్స్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు రూపొందించిన ఈ ఏఐ సిస్టమ్‌కు 'మార్స్' (MAARS Multimodal AI for Ventricular Arrhythmia Risk Stratification) అని పేరు పెట్టారు. ఇది కార్డియాక్ ఎంఆర్ఐ చిత్రాలను, రోగి ఆరోగ్య రికార్డులను సమగ్రంగా విశ్లేషించి, గుండెలో దాగి ఉన్న ప్రమాద సంకేతాలను గుర్తిస్తుంది. ముఖ్యంగా వైద్

# రైతులపై చర్చ నేను సిద్ధం : మాజీ మంత్రి కేటీఆర్





హైదరాబాద్: రైతు రాజ్యం ఎవరిదో తేల్చుకునేందుకు చర్చ పెడదాం రావాలని సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌ను స్వీకరిస్తున్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. శనివారం (జూలై 5) తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నా.. జూలై 8వ తేదీ ఉదయం 11గంటలకు సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో రేవంత్ రెడ్డితో చర్చకు సిద్ధమని ఛాలెంజ్ యాక్సెప్ట్ చేశారు. 72 గంటలు సమయం ఇస్తాం.. సీఎం రేవంత్ రెడ్డి ప్రిపేర్ అయ్యి రావాలి. రైతులకు ఎవరు ఏం చేశారో చర్చిద్దా మన్నారు. అన్నదాతకు సున్నం పెట్టిందే కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు. చంద్రబాబు జల దోపిడికి వంత పాడుతోంది ఎవరో తెలియదా..? చంద్రబాబు అస్సలు కోవర్టు సీఎం రేవంత్ రెడ్డేనని ఆరోపించారు. ప్రజాపాలన కాదు.. తెలంగాణలో చంద్రబాబు కోవర్టు పాలన సాగుతుందన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని అభినందిస్తున్నానని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రైతు సమస్యలపై చింతమడలోనైనా, కొండారెడ్డిపల్లెలో అయినా సరే.. రేవంత్ రెడ్డితో చర్చకు రెడీ అని అన్నారు. కేసీఆర్‌తో చర్చకు రేవంత్ రెడ్డి ముచ్చట పడ్తున్నాడు. కానీ కేసీఆర్‌తో చర్చించే అంత స్థాయి సీఎం రేవంత్ రెడ్డికి లేదు. ఆయనకు మేం చాలని అన్నారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలను తాను ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. ఉద్యోగాల కల్పనపై అశోక్ నగర్‌లో నిరుద్యోగుల మధ్య చర్చకు రావాలని సవాల్ విసిరారు. స్థానిక సంస్థల్లో సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో కూడా కాంగ్రెస్ జెడ్పీటీసీ గెలవదని జోస్యం చెప్పారు. సీఎం రేవంత్ వచ్చే ఎన్నికల్లో వంద సీట్లు గెలుస్తామంటున్నారు. వందనా.. వాళ్ళ బొందనా. వంద సీట్లు కాంగ్రెస్ ఎలా గెలుస్తుంది. వంద సీట్లు గెలవాలంటే ముందు ప్రజలు వాళ్లకు ఓట్లు వేయాలని కదా అని అన్నారు. రేవంత్ రెడ్డి దండుపాళ్యం గ్యాంగ్ మాత్రమే తెలంగాణలో జోరు మీదుందని విమర్శించారు. రేవంత్‌కు బేసిన్ తెలియదు.. బెండకాయ తెలియదని ఎద్దేవా చేశారు. ఎరువులు ఇవ్వటం చేతకాని వాడికి కేసీఆర్ తో చర్చ ఎందుకని నిలదీశారు. ఏ రైతు, ఏ ఎద్దును అడిగినా వ్యవసాయాన్ని పండుగ చేసింది కేసీఆర్ అని చెప్తారన్నారు. వ్యవసాయం మాత్రమే కాదు.. మత్స్య సంపదను సృష్టించిందే కూడా కేసీఆరేనని అన్నారు.



## దేవాలయాల అభివృద్ధికి మంజూరుచేసిన చెక్కులను పంపిణి చేసిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

హైదరాబాద్ జులై5 (సమయం న్యూస్) :సికింద్రాబాద్: ఆషాఢ బోనాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధి మరియు బోనాలకు సంబంధించిన ఇతర అవసరాల నిమిత్తం నిధులను మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన వివిధ దేవాలయాలకు ఈ రోజు గ్రాంట్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం తరపున ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి గారు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే కోటా నెల్లిమర్ గారు పాల్గొని ఉజ్జయిని మహంకాళి ఆలయంలో మల్లయ్య కమిటీ సభ్యులకు చెక్కులను అందించారు.

# మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులపై మంత్రి సమీక్ష

సనత్‌నగర్, అల్వాల్, కొత్తపేట టిమ్స్ హాస్పిటల్స్, వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఆరోగ్యశాఖ సెక్రటరీతో పాటు, ఆ శాఖ ఇతర ఉన్నతాధికారులు, ఆర్ అండ్ బీ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ ఏడాది చివరికల్లా హాస్పిటళ్లను ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించిన నేపథ్యంలో, పనుల పురోగతిపై మంత్రి సమీక్షించారు. హాస్పిటళ్ల సివిల్ వర్క్స్, ఎక్విప్‌మెంట్, డాక్టర్లు, సిబ్బంది నియామకం తదితర అంశాలపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు.

**డెడ్ లైన్ పెట్టుకుని పని చేయాలి: మంత్రి**

ఒక టైమ్‌లైన్ పెట్టుకుని అందరూ సమన్వయంతో పని చేయాలని, నిర్ణీత సమయంలో అన్ని పనులూ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. హాస్పిటళ్లు ప్రారంభించిన రోజు నుండే వైద్య సేవలు అందుబాటులోకి రావాలని అధికారులను ఆదేశించారు. ఈ నాలుగు హాస్పిటళ్ల కోసం అధునాతన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. ఎక్విప్‌మెంట్ కొనుగోలులో సంబంధిత డాక్టర్లు, టెక్నికల్ ఎక్స్‌పర్టుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.



# మహిళ సాధికారతలో తెలంగాణ రోల్ మోడల్

* **ఈనెల 12 నుంచి 18 వరకురాష్ట్రవ్యాప్తంగా ఉత్సవంలా వడ్డీ లేని రుణాలు**
* **ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



హైదరాబాద్ జూలై 5 (సమయం న్యూస్) :మహిళా సాధికారతలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలవాలని, దేశం అంతా తెలంగాణ రాష్ట్రానికి వచ్చి చూసేలా ప్రభుత్వ అందిస్తున్న ప్రోత్సాహాన్ని మహిళా సంఘాలు అందిపుచ్చుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ప్రజాభవంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మహిళా సంఘాలకు ఆర్టీసీ నుంచి రావాల్సిన అద్దె చెక్కులను అందజేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళలను మహారాణులుగా గౌరవించుకోవాలని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు పోతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళా సంఘాలు లాభాలు ఆర్జించి వారి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకొని బాగా ఎదగాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలను ప్రోత్సహిస్తుందని వివరించారు. రాష్ట్ర విభజన అనంతరం 10 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ నేతలు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాలకు ప్రోత్సాహకాలను గాలికి వదిలేసారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి వడ్డీ లేని రుణాలను ప్రారంభించి మహిళా సంఘాలను ప్రోత్సహించి వారితో ప్రత్యేకంగా వ్యాపారాలు చేయిస్తుందని తెలిపారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున లక్షలాదిమందితో సభ నిర్వహించి ఇప్పటికే రెండుసార్లు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేశామని గుర్తు చేశారు. మరోసారి వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఉత్సవంలా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. వడ్డీ లేని రుణాల ద్వారా లభించిన పెట్టుబడులను ఎలా సద్వినియోగం చేసుకోవాలి, ఏ ఏ వ్యాపారాలు చేయాలి అనే అంశంపై ఈనెల ఏడు నుంచి తొమ్మిది వరకు జిల్లా, మండల, గ్రామ శాఖ స్థాయిలో మహిళా సంఘాలు సమావేశమై చర్చించుకోవాలని వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం అందిస్తున్న విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని డిప్యూటీ సీఎం మహిళా సంఘాలకు సూచించారు. మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేయించి ఆ బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇప్పించాం, మొదటి దశలో కోటి రూపాయల అద్దెను ఈరోజు మహిళా సంఘాలకు ఆర్టీసీ ద్వారా అందజేయడం ఒక గొప్ప శుభ పరిణామం అని డిప్యూటీ సీఎం హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఆర్టీసీ నుంచి పెద్ద ఎత్తున రాబడులు మహిళా సంఘాలకు అందుతాయని, త్వరలోనే వాటిని ప్రకటిస్తామని తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో విద్యుత్ శాఖ మహిళా సంఘాలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందాలు చేసుకున్న విషయాన్ని డిప్యూటీ సీఎం వివరించారు. మహిళా సంఘాల ద్వారా 1,000 మెగావాట్లకు తగ్గకుండా విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ఒప్పందాలు జరిగాయని తెలిపారు. రాష్ట్రంలో అవకాశం ఉన్న ప్రతి దగ్గర క్యాంటీన్లు, పాఠశాలల మరమ్మత్తులు, విద్యార్థుల స్కూల్ డ్రెస్సులు కుట్టడం వంటి పనులను మహిళా సంఘాలకు ఇచ్చి వారిని ఆర్థికంగా ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళా సంఘాలు తీసుకున్న వడ్డీ లేని రుణాలు ఎక్కడ పెట్టుబడి పెట్టాలి, ఎలాంటి వ్యాపారాలు చేయించాలి, మహిళా సంఘాలు ఉత్పత్తి చేసిన వస్తువులను తిరిగి ప్రభుత్వమే కొనుగోలు చేసే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు అందులో భాగంగా మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించాం, ప్రతి ఏటా 20 వేల కోట్లకు తగ్గకుండా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. నెల 12నుంచి 18వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో ప్రజలందరి సమక్షంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కుల పంపిణీ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. కేవలం వడ్డీ లేని రుణాలే కాదు బ్యాంకు లింకేజ్, లోన్ బీమా, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం మనందరిదీ సమాజంలో కుటుంబ వ్యవస్థ ప్రధానమైనది ఆ వ్యవస్థను నడిపేది మహిళ వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తే రాష్ట్రం, ప్రజలు తలెత్తుకుని జీవించే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడుతుందని తెలిపారు.



## మౌలిక సదుపాయాల పై ఆరా తీసిన కలెక్టర్ రాహుల్ రాజ్

మెదకు జులై 5 (సమయం న్యూస్) :ప్రభుత్వ రెసిడెన్షియల్ గురుకులాలలో సౌకర్యాలను మెరుగుపరచడంలో, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడంలో ప్రభుత్వం ప్రత్యేక ప్రత్యేక దృష్టి సారించినదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం ఆయన ఆకస్మిక పర్యటనలో భాగంగా కొల్చారం మండలం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, మరియు కళాశాలను తనిఖీ చేశారు. తరగతి గదులు , హాస్టళ్లు , మరుగుదొడ్లను పరిశీలించి, అవసరమైన చోట మెరుగుదలలను సూచించారు.విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, మెనూపై ఆరా తీశారు. కల్పిస్తున్న వసతుల వివ రాలను ప్రిన్సిపాళ్లను అడిగి తెలుసుకున్నారు నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని మరింత సౌకర్యాలు మెరుగు దిశగా కృషి చేస్తామన్నారు.





## గురుకుల కళాశాలల్లో తనిఖీలు నిర్వహించిన కలెక్టర్

మహబూబ్ నగర్ జూలై5 (సమయం న్యూస్) :జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శనివారం జిల్లా కేంద్రంలోని గురుకుల కళాశాలలను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న విద్యా , మౌలిక సదుపాయాల పరిరక్షణపై ప్రత్యేక దృష్టితో ఈ తనిఖీలు చేపట్టారు. అప్పన్న పల్లి లోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ను,పిల్లల మర్రి లోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలను సందర్శించి తరగతుల గదుల్లో విద్యార్థులు చదువుతున్న తీరును,మౌలిక వసతులను పరిశీలించారు. అలాగే డార్మెటరీలు, టాయిలెట్లు తదితర వసతుల పై. ఆరా తీశారు. అవసరమైన అభివృద్ధి పనులపై అక్కడి సిబ్బందికి సూచనలు చేశారు. గిరిజన మహిళ శిశు సంక్షేమ శాఖ లో హాస్టల్ రూం లలో డార్మెటరీ కిటికీలకు మెష్ ఏర్పాటు చేయాలని, డోర్ లు,కిటికీలు రిపేర్లు చేపట్టాలని సూచించారు.విద్యార్థినులకు సరి పడా డబుల్ కాట్ బెడ్ లు, లేవని ప్రిన్సిపాల్ తెలిపారు. బాత్రూంలలో గాలి వెళ్లేందుకు ఎగ్జాస్ట్ ప్యాన్ లో ఏర్పాటు చేయాలని సూచించారు.కిచెన్ రూం పరిశీలించారు.కూరగాయలు తాజాగా తీసుకొని వండించాలని సూచించారు. పిల్లల మర్రి లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ మహిళా డిగ్రీ కళాశాల ను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై సమీక్ష జరిపారు. ఈ తనిఖీల నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ విద్యార్థుల భద్రత, అభ్యాసం, మౌలిక వసతుల మెరుగుదల కోసం అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని, అవసరమైన చర్యలు వేగంగా చేపట్టాలని సూచించారు. మెనూ ప్రకారం ఆహారం అందించాలని సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్, కలశాలల ప్రిన్సిపాల్ లు ఉన్నారు.



## సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

* **పాఠశాలలో శుభ్రత, పారిశుధ్యంపై రోజువారీ పర్యవేక్షణ చేయాలి**
* **విద్యార్థుల భద్రత, వసతులపై ప్రత్యేక దృష్టి : పి. ప్రావీణ్య, జిల్లా కలెక్టర్.**

సంగారెడ్డి జులై 5 (సమయం న్యూస్) :పటాన్చెరు మండలం, ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, హాస్టళ్ల పరిశుభ్రత, ఆహార నాణ్యత, బోధన విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ము ఖా ము ఖీ మా ట్లా డా రు . సమస్యలు,అవసరాలు,అభిప్రాయాలు స్వయంగా తెలుసుకున్నారు. మీ ఈ భవిష్యత్తు బాగుండాలి అంటే బాగా చదవాలి, ధైర్యంగా ఉండాలని అన్నారు.విద్యార్థుల భద్రత, మౌలిక వసతుల మెరుగుదల కోసం నిరంతరం నిఘా ఉంచాలని, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తనిఖీల్లో భాగంగా టాయిలెట్లు, భోజన శాల, వసతిగృహాలను పరిశీలించి అవసరమైన అభివృద్ధి పై అధికారులకు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా భద్రంగా ఉండేలా పాఠశాల వాతావరణం ఉండాలన్నారు. అధ్యాపకులు ఎప్పటికప్పుడు విద్యార్థులతో మాట్లాడుతూ వారిని పరిశీలిస్తూ ఉండాలన్నారు.పాఠశాలలో శుభ్రత, పారిశుధ్యంపై రోజువారీ పర్యవేక్షణ నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి

* **రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**
* **ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వాటా మేరకు వెచ్చించాలి**





నిజామాబాద్, జూలై 05(సమయం న్యూస్): ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని సమావేశ మందిరంలో శనివారం ఆయన కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమి షనర్ పి.సాయి చైతన్యల ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా షెడ్యూల్డు కులాలు, తెగల వారి కోసం వెచ్చిస్తున్న నిధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పెట్టకుండా చూడాలన్నారు. నిధులు దుర్వినియోగం అయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జనాభా ప్రాతిపదికన నిధులు ఖర్చు చేయాలని అధికారులకు హితవు పలికారు. దీర్ఘకాలికంగా పేరుకుపోయిన ఎస్సీ, ఎస్టీ భూముల సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీల సమస్యల పట్ల మానవతా దృక్పథంతో పని చేయాలన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి జూలై మాసం నుండి కార్యాచరణ రూపొందించుకొని, ప్రతి నెల చివరి శనివారం పౌర హక్కుల దినాన్ని నిర్వహించి తహసిల్దార్, పోలీస్ అధికారి తప్పనిసరిగా హాజరు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. జిల్లాలోని సమస్యలను తెలుసుకునేందుకు వీలుగా మూడు మాసాలకు ఒకసారి డివిఎంసి సమావేశాలు నిర్వహించి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మూఢ నమ్మకాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన చట్టాలపై, అవి అందరికీ సమానమనే విషయాన్ని అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా అంకిత భావంతో పని చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు పక్కాగా జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, స్వయం ఉపాధి కార్యక్రమాలలో కూడా వాటాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీలకు లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. కార్పొరేషన్ల ద్వారా వచ్చే పథకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. ఎస్సీ, ఎస్టీలను వేధింపులకు గురి చేసే వారి పట్ల కమిషన్ కఠిన చర్యలు చేపడుతుందని అన్నారు. కాగా, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నోట్ బుక్కులు, టెక్స్ట్ బుక్కులు, ఏకరూప దుస్తులు అందేలా చూడాలన్నారు. అంతకుముందు ఐడీఓసీ కి చేరుకున్న కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. కమిషన్ చైర్మన్, జిల్లా అధికారులు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమీక్షలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నీలాదేవి, జిల్లా శంకర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిణి రజిత, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి జి హెచ్ ఎం సి కమిషనర్ ఆర్ వి కర్ణన్

హైదరాబాద్ జూలై5 (సమయం న్యూస్) : హైదరాబాద్ జిల్లా ఎన్నికల, జి హెచ్ ఎం సి కమీషనర్ శనివారం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, చూడి బజార్ లో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును పరిశీలించారు. ఈ సందర్భంగా, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, నియంత్రణ పద్ధతులను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. కమిషనర్ వెంట ఏ సి ఎలక్షన్ మంగతాయారు, తదితరులు పాల్గొన్నారు.





# అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

* **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జూలై5 (సమయం న్యూస్) :ప్రభుత్వ శాఖల అధికారులు ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలను కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి ఆయా కార్యాలయాల రిజిస్టర్లు, రికార్డులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది హాజరు పట్టికలు, ఆయా కార్యాలయాల పరిధిలో కొన సాగుతున్న పనుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు పనిచేస్తాయని, ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు ప్రజలకు చేరువలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. అధికారులు, ఉద్యోగులు, ఇబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, వివిధ సమస్యలపై కార్యాలయాలకు వచ్చే ప్రజలకు జవాబుదారీగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించా

# ఆధునిక సాంకేతిక పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

* **రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు**
* **డిజిటల్ పాఠశాలగా మంథని జడ్పిహెచ్ఎస్ ను తీర్చిదిద్దాలి**
* **ఏఐ టూల్స్, స్పోకన్ ఇంగ్లీష్ పై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించాలి**
* **మంథని పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు**



మంథని, జూలై 05 (సమయం న్యూస్) : ఆధునిక సాంకేతికత పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మంథని జూనియర్ కళాశాల మైదానంలో 35 లక్షల నిధులతో చేపట్టిన సింథటిక్ టెన్నిస్ కోర్టు, 10 లక్షలతో చేపట్టిన చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులకు, 4 కోట్ల 5 లక్షల 50 వేల రూపాయలతో చేపట్టిన రావుల చెరువు బ్యూటిఫికేషన్ పనులకు , 2 కోట్ల 99 లక్షల రూపాయలతో చేపట్టిన అయ్యగారి చెరువు బ్యూటిఫికేషన్ పనులకు ,గంగపురి వద్ద 2 కోట్ల 55 లక్షల రూపాయలతో చేపట్టిన 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. మంథని పట్టణంలోని బోయిన్ పేట వద్ద 12 లక్షల రూపాయలతో నిర్మించిన చిల్డ్రన్ పార్క్, పోచమ్మ వాడ పాల కేంద్రం వద్ద ఉష ఇంటర్నేషనల్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మహిళ కుట్టు శిక్షణ కేంద్రాన్ని , సీతారామ సేవా సదన్ సౌజన్యంతో మంత్ర పురి పరిసర గ్రామ ప్రజలకు బ్రహ్మ తీర్థం ముక్తి దామం (గ్యాస్ ఆధారిత జ్వలన యంత్రం) , జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో సీడ్స్ ఎన్.జి.ఓ ద్వారా 58 లక్షలతో నిర్మించిన అధునాతన డిజిటల్ క్లాస్ లు, లైబ్రరీని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, విద్యా ,వైద్యం రంగాల పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని అన్నారు. పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందని నమ్మకం కలిగిస్తూ బడి బాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. మంథని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో 25 మంది కొత్త విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుంచి వచ్చి చేరడం చాలా సంతోషకరమని అన్నారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేసిందని అన్నారు. నిబంధనల ప్రకారం ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతులకు తన వంతు ప్రయత్నం చేస్తానని మంత్రి తెలిపారు. మెగా డీఎస్సీ నిర్వహించి నూతనంగా 10 వేల పైగా ఉపాధ్యాయ పోస్టులను మనం భర్తీ చేశామని అన్నారు. 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను మొదటి ఏడాదిలోనే భర్తీ చేశామని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు ఎక్కడ ఎటువంటి ఆరోపణలు రాకుండా పారదర్శకంగా పూర్తి చేసామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నూతన సాంకేతికతను నేర్పించాలనే లక్ష్యంతో మంథని బాలికల పాఠశాలలో 58 లక్షలతో డిజిటల్ క్లాస్ రూమ్ లను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగ్గా కంప్యూటర్ ల్యాబ్ , లైబ్రరీ మన విద్యార్థులకు అందుబాటులో ఉందని అన్నారు. భవిష్యత్తులో వచ్చే సాంకేతికతను అలవాటు చేసుకుంటూ పోటీ ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాలని అన్నారు. మంథని నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో డిజిటల్ క్లాస్ లను ఏర్పాటు చేయాలని, దీని కోసం సిఎస్ఆర్ నిధులు వినియోగిస్తామని అన్నారు. రోబోటిక్స్, డ్రైవర్ లెస్ కార్లు వంటి సాంకేతిక అంశాలు పిల్లలకు నేర్పాలని అన్నారు. మంథని లో ఉన్న ప్రోటో టైపింగ్ ఇన్నోవేషన్ సెంటర్ ను విద్యార్థులు వాడుకోవాలని మంత్రి సూచించారు. ఏఐ టూల్స్ (కృత్రిమ మేధస్సు) పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని అన్నారు. టీచర్స్ కు కూడా ఏ.ఐ బోధన పై శిక్షణ అందిస్తామని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్ రావాల్సిన అవసరం ఉందని, దీని కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. మంథని పాఠశాలలో టీచర్లకు డిజిటల్ స్టాఫ్ రూమ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. మంథని పట్టణంలో చిన్న సాఫ్ట్ వేర్ కంపెనీ ఏర్పాటు చేశామని, 30 మంది యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. స్థానిక యువతకు ,విద్యార్థులకు నైపుణ్యాలు పెంచితే పరిశ్రమలు కూడా ఇక్కడ అధికంగా వస్తాయని అన్నారు. పాఠశాలలో ఉన్న మిగిలిన క్లాస్ రూమ్ లను కూడా డిజిటల్ చేయాలని, *డిజిటల్ పాఠశాలగా మంథని జడ్పిహెచ్ఎస్ ను తీర్చిదిద్దాలని మంత్రి ఆదేశించారు. పిల్లలు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలని, పెరుగుతున్న సాంకేతికతను ఉపయోగించాలని, దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుడా వైస్ చైర్మన్ గా చాహత్ బాజ్ పాయ్

* **శుభాకాంక్షలు తెలిపిన కుడా అధికారులు సిబ్బంది....**



హన్మకొండ : జులై 5 (సమయం న్యూస్) : కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) వైస్ చైర్మన్ గా చాహత్ బాజ్ పాయ్ శనివారం హన్మకొండ లోని కుడా కార్యాలయం లో పదవి బాధ్యతలు చేపట్టారు. బల్దియా కమిషనర్ గా కొనసాగుతున్న చాహత్ బాజ్ పాయ్ ను కుడా వైస్ చైర్మెన్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన తరుణంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భం గా కుడా అధికారులు సిబ్బంది వైస్ చైర్మెన్ కు పుష్పగుచ్ఛాలు పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి

* **రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**
* **ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వాటా మేరకు వెచ్చించాలి**



నిజామాబాద్, జూలై 05 (సమయం న్యూస్) : ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని సమావేశ మందిరంలో శనివారం ఆయన కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యల ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా షెడ్యూల్డు కులాలు, తెగల వారి కోసం వెచ్చిస్తున్న నిధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పెట్టకుండా చూడాలన్నారు. నిధులు దుర్వినియోగం అయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జనాభా ప్రాతిపదికన నిధులు ఖర్చు చేయాలని అధికారులకు హితవు పలికారు. దీర్ఘకాలికంగా పేరుకుపోయిన ఎస్సీ, ఎస్టీ భూముల సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీల సమస్యల పట్ల మానవతా దృక్పథంతో పని చేయాలన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి జూలై మాసం నుండి కార్యాచరణ రూపొందించుకొని, ప్రతి నెల చివరి శనివారం పౌర హక్కుల దినాన్ని నిర్వహించి తహసిల్దార్, పోలీస్ అధికారి తప్పనిసరిగా హాజరు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. జిల్లాలోని సమస్యలను తెలుసుకునేందుకు వీలుగా మూడు మాసాలకు ఒకసారి డివిఎంసి సమావేశాలు నిర్వహించి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మూఢ నమ్మకాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన చట్టాలపై, అవి అందరికీ సమానమనే విషయాన్ని అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా అంకిత భావంతో పని చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు పక్కాగా జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, స్వయం ఉపాధి కార్యక్రమాలలో కూడా వాటాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీలకు లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. కార్పొరేషన్ల ద్వారా వచ్చే పథకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. ఎస్సీ, ఎస్టీలను వేధింపులకు గురి చేసే వారి పట్ల కమిషన్ కఠిన చర్యలు చేపడుతుందని అన్నారు. కాగా, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నోట్ బుక్కులు, టెక్స్ట్ బుక్కులు, ఏకరూప దుస్తులు అందేలా చూడాలన్నారు. అంతకుముందు ఐడీఓసీ కి చేరుకున్న కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. కమిషన్ చైర్మన్, జిల్లా అధికారులు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమీక్షలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నీలాదేవి, జిల్లా శంకర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిణి రజిత, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వైద్యుల సేవలకు గౌరవం

- **రెడ్క్రాస్ సోసైటీ ఆధ్వర్యంలో మెడికల్ ఎక్సలెన్స్ అవార్డ్స 2025**



హైదరాబాద్, జూలై 5 : వైద్య వృత్తిలో నిరంతరంగా ప్రజాసేవ చేస్తున్న వైద్యులను గౌరవించేందుకు హైదరాబాద్ జిల్లా రెడ్క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 'మెడికల్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025' వేడుకను ఘనంగా నిర్వహించారు. డాక్టర్స్ డే సంద ర్భంగా జరిగే ఈ కార్యక్రమాన్ని శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సోమాజిగూడ సంస్కృతి రాజ్ భవన్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ & రెడ్క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు హరిచందన ఐఏఎస్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రెడ్క్రాస్ సొసైటీ చైర్మన్ ఎం. దాన కిషోర్, ఐఏఎస్ గౌరవ అతిథిలుగా పాల్గొన్నారు. తెలంగాణ రెడ్క్రాస్ సొసైటీ జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరాములు, డా. ఓ.ఎస్. రెడ్డి స్టేట్ ట్రెజరర్, నేషనల్ కమిటీ మెంబర్ డా. పి. విజయచందర్ రెడ్డి వరంగల్ జిల్లా రెడ్క్రాస్ సొసైటీ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.

**ఉత్తమ పురస్కారాలు**

రెడ్క్రాస్ సొసైటీ నిర్వహించిన 'మెడికల్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025' లో పులువురు డాక్టర్లు ఉత్తమ అవార్డులు అందుకున్నారు. వైద్య వృత్తిలో ఉత్తమ సేవలు అందించిన డాక్టర్ జె. వెం కటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి హైదరాబాద్ జిల్లా, డా. జయమాలినీ అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి హైదరాబాద్, డా. సాయిబాబా ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, కింగ్ కోటి, డా. జయశ్రీ ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, లాలాపేట్, డా. మురళి ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, గోల్కొండ, డా. విజయ నిర్మల ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, శ్రీరాం నగర్, డా. శ్రీకల ప్రోగ్రాం ఆఫీసర్, బాల్యదోష నివారణ (బీడీకే), డా. అశ్రిత రెడ్డి ప్రోగ్రాం ఆఫీసర్, ఎన్సీడీ, డా. ఐషా వైద్య అధికారి, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, కుమ్మర్వాడి ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, రెడ్క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు హరిచందన ఐఏఎస్ మాట్లాడుతూ ఉత్తమ సేవలు అందించిన డాక్టర్లకు పురస్కారాలు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు మరిన్ని ఉత్తమ వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. కాగా పురస్కారాలు అందుకున్న డాక్టర్లు మాట్లాడుతూ పురస్కారాలు అందుకోవడంతో మాకు మరింత బాధ్యత పెరిగిందని పేర్కొన్నారు. ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించి వైద్య వృత్తికి కృషి చేస్తామని తెలిపారు. రెడ్క్రాస్ ఆరోగ్య సేవలో సీపీఆర్ కన్వీనర్ డా. ఎన్. కీర్తన యాదవ్, జిల్లా రెడ్క్రాస్ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కె. విజయ కుమారి, ఈ.వి. శ్రీనివాస్, ఎల్. అనంతరావు, పి. వీరమణి, పి. జ్యోతి, రాధాకృష్ణ, మిది రియాజుద్దీన్, డా. అబ్దుల్ మజీద్, వి. మణీదీప్, కోటి ధర్మతేజ్, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా భవిత సెంటర్‌లో ఉచిత వైద్య శిబిరం

* **డాక్టర్లు సూర్యుడు లాంటి వారు : లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. మహేంద్ర కుమార్ రెడ్డి**






హైదరాబాద్, జూలై 4 : జాతీయ వైద్యులు దినోత్సవం సందర్భంగా ముషీరాబాద్‌లోని భవిత సెంటర్‌లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డా. హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ, లయన్స్ క్లబ్ 320డి1 ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ 320 డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. జి. మహేంద్ర కుమార్ రెడ్డి, డా. మనోజ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ వి.జే.టి. విద్యాసాగర్, లయన్ సి.హెచ్. గోపాలకృష్ణ, వనితా భారత్ అధ్యక్షురాలు జి.కృష్ణవేణి, జి.లక్ష్మి, జయశ్రీ, డా. హిప్నో పద్మా కమలాకర్ పాల్గొన్నారు. వారు పిల్లలకు పోషకాహారం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ--- "డాక్టర్లు సూర్యుడిలాంటి వారు. సూర్యుడు అంధకారాన్ని తొలగించి వెలుగు నింపినట్లే, వైద్యులు మానవ జీవితాల్లో ఆరోగ్యపు వెలుగును నింపుతారు. వారి త్యాగం, సేవలను మరచిపోలేము" అని పేర్కొన్నారు. వైద్యులు కేవలం రోగాలను పరీక్షించి మందులు అందించే వాళ్లే కాక, సమాజానికి జీవం పోసే దేవదూతలని అభివర్ణించారు. ప్రజల ఆరోగ్య భద్రత కోసం తమ కుటుంబాన్ని పక్కన పెట్టి, అహర్నిశలు సేవలందించే నిజమైన హీరోలు వైద్యులని తెలిపారు.

# రేవంత్ కు బేసిన్ లు తెలియదు... బెండకాయలు తెలియదు: కేటీఆర్

* రైతు సమస్యలపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్న కేటీఆర్
* సోమాజిగూడ ప్రెస్ క్లబ్ కు రావాలని సవాల్
* అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని విమర్శ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. సాగునీటి ప్రాజెక్టులు, రైతు సమస్యలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించిన కేటీఆర్, సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు. ఈ నెల 8వ తేదీ ఉదయం 11 గంటలకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కు తాము వస్తామని, చర్చకు సిద్ధపడేందుకు సీఎంకు 72 గంటల సమయం ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రికి బేసిన్‌ల గురించి గానీ, ప్రాజెక్టుల గురించి గానీ కనీస అవగాహన లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ నీళ్లు ఆంధ్రాకు, నిధులు ఢిల్లీకి తరలిపోతున్నాయని, నియామకాలు ఆయన వ్యక్తులకే దక్కుతున్నాయని ఆరోపించారు. సమైక్య రాష్ట్రంలో నీళ్ల వాటాలో అన్యాయం జరగడం వల్లే తెలంగాణ ఉద్యమం పుట్టిందని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం రైతుబంధును నాట్లు వేసే సమయంలో ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం



ఓట్లు వచ్చే ముందు రైతు భరోసా ఇస్తోందని విమర్శించారు. ఇప్పటివరకు రైతులకు ఎకరానికి 19 వేల రూపాయలు ఎగ్గొట్టి అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. చంద్రబాబుకు కోవర్ట్ అని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ సమర్థించారు. ఆ ఎమ్మెల్యే చాలా కరెక్టుగా చెప్పారని, ఆయనను అభినందిస్తున్నానని పేర్కొన్నారు. తాము కల్పించిన ఉద్యోగాలను కూడా కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకుంటూ సిగ్గులేకుండా ప్రచారం చేసుకుంటోందని మండిపడ్డారు. సీఎం తన సభల్లో బూతులు మాట్లాడుతూ రంకెలు వేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. చర్చకు కేసీఆర్ అవసరం లేదని, తామే చాలని అన్నారు. మందబలంతో కాకుండా 10-15 మందితోనే ప్రెస్‌క్లబ్‌కు వస్తామని, మీడియా ముందే అన్ని విషయాలు తేల్చుకుందామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## తెలంగాణలో ఓటరు జాబితా నుంచి
# మాజీ ఎమ్మెల్యే పేరు తొలగింపు..

* వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌కు షాక్
* ఓటరు జాబితా నుంచి ఆయన పేరు తొలగించిన అధికారులు
* భారత పౌరుడు కాదన్న హైకోర్టు తీర్పుతో ఈ చర్యలు
* ప్రస్తుత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ న్యాయపోరాటం ఫలితంగా ఈ పరిణామం
* చెన్నమనేని ఇంటికి నోటీసులు అంటించిన ఎన్నికల సిబ్బంది
* నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నేత ఓటు హక్కు కోల్పోవడంపై చర్చ



తెలంగాణ రాజకీయాల్లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. వేములవాడ నియోజకవర్గం నుంచి నాలుగు పర్యాయాలు శాసనసభ్యుడిగా ప్రాతినిధ్యం వహించిన చెన్నమనేని రమేష్ తన ఓటు హక్కును కోల్పోయారు. ఆయన భారత పౌరుడు కాదని ఇటీవల హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో అధికారులు ఆయన పేరును వేములవాడ ఓటరు జాబితా నుంచి తొలగించారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు చెన్నమనేని రమేష్ నివాసానికి నోటీసులు అంటించారు. ఆయన పౌరసత్వం చెల్లదని, అందువల్ల ఓటరుగా కొనసాగే అర్హత లేదని ఆ నోటీసులో పేర్కొన్నారు. దీనిపై చెన్నమనేని వైపు నుంచి సమాధానం రావాల్సి ఉంది. ఓటరు జాబితాలో పేరు తొలగింపుపై గతంలో అధికారులు నోటీసులు జారీ చేశారు. సమాధానం రాకపోవడంతో ఓటరు జాబితా నుంచి ఆయన పేరును తొలగించారు. చెన్నమనేని పౌరసత్వంపై ప్రస్తుత వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సుదీర్ఘకాలంగా న్యాయపోరాటం చేసిన విషయం విదితమే. ఈ పోరాటం ఫలితంగానే హైకోర్టు తీర్పు వెలువడింది. కోర్టు తీర్పును తక్షణమే అమలు చేయాలని, ఓటరు జాబితా నుంచి చెన్నమనేని పేరును తొలగించాలని ఆది శ్రీనివాస్ అధికారులను కోరారు. ఆయన విజ్ఞప్తి మేరకు అధికారులు ఈ చర్యలు చేపట్టారు. ఒక రాష్ట్రంలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తి, పౌరసత్వ వివాదం కారణంగా ఓటు హక్కును కోల్పోవడం బహుశా దేశంలోనే ఇదే తొలిసారి అంటూ రాజకీయ వర్గాల్లో చర్చించుకుంటున్నారు.

## ఉత్తర కుమారుడి ప్రగల్భాలు ఆపండి..
# కేటీఆర్‌పై చామల కిరణ్ కుమార్ రెడ్డి ఫైర్

* రైతు రాజ్యంపై చర్చకు రావాలని కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్
* కేసీఆర్ బదులు తానే వస్తానంటూ స్పందించిన కేటీఆర్
* కేటీఆర్ వ్యాఖ్యలపై భువనగిరి కాంగ్రెస్ ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర విమర్శలు
* కేటీఆర్‌వి ఉత్తర కుమారుడి ప్రగల్బాలంటూఎద్దేవా
* ముందు ప్రతిపక్ష నేత కేసీఆర్‌ను అసెంబ్లీకి తీసుకురావాలని డిమాండ్

తెలంగాణలో రైతు రాజ్యం ఎవరి వల్ల సాధ్యమైందో తేల్చుకుందామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌పై బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది.



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. కేటీఆర్ ఇకనైనా ఉత్తర కుమారుడి ప్రగల్భాలు ఆపాలని, ఆయనకు సవాళ్లు అచ్చిరావని ఎద్దేవా చేశారు. గతంలో కూడా కేటీఆర్ ఇలాగే సవాళ్లు విసిరి తప్పించుకున్న సందర్భాలు చాలా ఉన్నాయని కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని సవాల్ చేసే స్థాయి, అర్హత కేటీఆర్‌కు లేవని ఆయన మండిపడ్డారు. ముందుగా, ప్రతిపక్ష నేత హోదాలో ఉండి కూడా అసెంబ్లీకి రాని తన తండ్రి కేసీఆర్‌ను ఫామ్‌హౌస్ నుంచి శాసనసభకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాతే చర్చల గురించి మాట్లాడాలని హితవు పలికారు. అంతేకాకుండా, కేటీఆర్‌కు అంతగా ఆసక్తి ఉంటే తండ్రిని బతిమాలి ప్రతిపక్ష నేత హోదాను తాను తీసుకుని, ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చకు రావాలని సూచించారు. అలా కాకుండా పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతూ తొడలు కొడితే ప్రజలు నవ్వుకుంటారని చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

# మీ ఇంటి ముందు ఇలా ఉంటే నిమిషమైనా ఉండగలరా?
## : జీహెచ్ఎంసీ కమిషనర్‌పై కిషన్ రెడ్డి ఆగ్రహం

* హైదరాబాద్‌లోని శ్రీకృష్ణనగర్ బస్తీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటన
* ఇళ్ల ముందు పారుతున్న మురుగునీటిపై స్థానికుల ఆవేదన
* అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కిషన్ రెడ్డి
* జీహెచ్ఎంసీ కమిషనర్‌పై ఫోన్‌లోనే ఆగ్రహం
* వారం రోజుల్లో సమస్యను పరిష్కరించాలని ఆదేశం

హైదరాబాద్ నగరంలోని ఓ బస్తీలో నెలకొన్న దుస్థితిపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంపై తీవ్రస్థాయిలో మండిపడిన ఆయన, జీహెచ్ఎంసీ కమిషనర్‌పై ఫోన్‌లోనే ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని శ్రీకృష్ణనగర్ బస్తీలో కిషన్ రెడ్డి శనివారం నాడు పర్యటించారు. ఈ సందర్భంగా సీ బ్లాక్‌లోని కమ్యూనిటీ హాల్ వద్ద ఇళ్ల ముందు మురుగునీరు ఏరులై పారుతుండటాన్ని గమనించారు. రోజుల తరబడి ఇదే పరిస్థితి కొనసాగుతోందని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆయన ఎదుట వాపోయారు. ప్రజల ఇబ్బందులను చూసి చలించిపోయిన కిషన్ రెడ్డి, అక్కడి నుంచే జీహెచ్ఎంసీ కమిషనర్‌కు ఫోన్



చేశారు. "మీ ఇంటి ముందు ఇలా మురుగునీరు ప్రవహిస్తుంటే ఒక్క నిమిషమైనా ఉండగలరా?" అని తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. అధికారుల తీరు ఏమాత్రం బాగోలేదని అసహనం వ్యక్తం చేశారు. తక్షణమే చర్యలు చేపట్టి, వారం రోజుల్లోగా ఈ మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గడువు విధించారు.

# సీతక్కకు బెదిరింపు లేఖ..
## మావోయిస్టుల కొత్త ట్విస్ట్!

* మంత్రి సీతక్కకు బెదిరింపు లేఖపై తీవ్ర దుమారం
* వారం క్రితం వైరల్ అయిన మావోయిస్టుల పేరిట లేఖ
* తాజాగా తెరపైకి వచ్చిన మరో సంచలన లేఖ
* ఆ లేఖ తాము రాయలేదని స్పష్టం చేసిన మావోయిస్టు పార్టీ



రాష్ట్ర మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ కొన్ని రోజుల క్రితం విడుదలైన మావోయిస్టుల లేఖ తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపిన విషయం విదితమే. అయితే, ఈ వ్యవహారంలో తాజాగా కీలక మలుపు చోటుచేసుకుంది. ఆ లేఖను తాము విడుదల చేయలేదని మావోయిస్టు పార్టీయే స్వయంగా ప్రకటించింది. వారం క్రితం మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ మావోయిస్టుల పేరుతో ఒక లేఖ వెలుగులోకి వచ్చింది. ఇది మీడియాలో, సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా ప్రచారమైంది. ఈ పరిణామంతో రాజకీయ వర్గాల్లోనూ ఆందోళన వ్యక్తమైంది. అయితే, ఈ లేఖపై మొదటి నుంచి కొన్ని సందేహాలు వ్యక్తమవుతున్న తరుణంలో మావోయిస్టు పార్టీయే దీనిపై స్పష్టత ఇచ్చింది. సీతక్కను ఉద్దేశించి తాము ఎలాంటి లేఖ రాయలేదని తేల్చిచెబుతూ మావోయిస్టు పార్టీ తాజాగా ప్రకటన విడుదల చేసింది. మావోయిస్టు పార్టీయే స్వయంగా ఖండించడంతో ఆ మొదటి లేఖను ఎవరు సృష్టించారు? వారి ఉద్దేశం ఏంటి? అనే దానిపై చర్చ జరుగుతోంది.

## తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడిగా
# రామచందర్‌రావు బాధ్యతల స్వీకరణ

* తెలంగాణ బీజేపీ పగ్గాలు చేపట్టిన ఎన్. రామచందర్‌రావు
* హాజరైన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ
* గజమాలతో రామచందర్‌రావుకు ఘన సత్కారం
* బాధ్యతల స్వీకరణకు ముందు ఆలయాల్లో ప్రత్యేక పూజలు



బీజేపీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా సీనియర్ నేత ఎన్. రామ చందర్‌రావు శని వారం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమా నికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, ఎంపీ డీకే అరుణతో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన నేతలు, ఆయన్ను గజమాలతో ఘనంగా సత్కరించారు. అంతకు ముందు రామచందర్‌రావు తన నివాసం నుంచి పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరారు. అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే ముందు ఆయన ఉస్మానియా విశ్వ విద్యాలయంలోని సరస్వతీ దేవి ఆలయంలో, చారిత్రక చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి, అమ్మవార్ల ఆశీర్వాదం తీసుకున్నారు.


# వాణిజ్య కేంద్రాల్లో పని గంటలు..
# తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు

* ఉద్యోగుల పని వేళల పరిమితిని సవరించిన ప్రభుత్వం
* రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు
* వారంలో పని వేళలు 48 గంటలకు మించరాదని ఉత్తర్వులు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాణిజ్య కేంద్రాలలో పనిచేసే ఉద్యోగుల పని వేళల పరిమితిని సవరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతిచ్చింది. అయితే, వారంలో పని వేళలు 48 గంటలకు మించరాదని స్పష్టం చేసింది. పరిమితి దాటితే మాత్రం ఓటీ వేతనం చెల్లించాలని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొంది. రోజులో ఆరు గంటల పనివేళల్లో కనీసం అరగంట విరామం ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. విరామంతో కలిపి రోజుకు 12 గంటల కంటే ఎక్కువ పని చేయించరాదని ఆదేశించింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా పని వేళలను సవరించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# ఆసుపత్రి నుంచి మాజీ సీఎం కేసీఆర్ డిశ్చార్జ

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యం నుంచి పూర్తిగా కోలుకున్నారు. గురువారం సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చేరిన ఆయన, ఈ రోజు సంపూర్ణ ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యారు. అనంతరం ఆయన నేరుగా నందినగర్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. ఈ నెల 3వ తేదీన జ్వరంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు గణనీయంగా పెరగడం, సోడియం స్థాయిలు పడిపోవడంతో కేసీఆర్‌ను కుటుంబసభ్యులు హుటాహుటిన యశోద ఆసుపత్రిలో చేర్పించిన విషయం తెలిసిందే. ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందించారు. ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి పూర్తిగా నిలకడగా ఉందని యశోద ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఆయన రక్తంలో చక్కెర, సోడియం స్థాయిలు సాధారణ స్థితికి చేరాయని స్పష్టం చేశారు. జ్వరం కూడా తగ్గడంతో నిన్నటి నుంచే ఆయన ఉత్సాహంగా ఉన్నారని, పార్టీ నేతలతో కూడా మాట్లాడారని



తెలిసింది. ఆరోగ్యం పూర్తిగా కుదుటపడటంతో ఆయన్ను డిశ్చార్జ్ చేసేందుకు వైద్యులు అనుమతించారు.

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక · తెలుగు దినపత్రిక



## మరో రికార్డు బద్దలు కొట్టిన
## భారత చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ



వైభవ్ సూర్యవంశీ... ఇప్పుడీ పేరు అంతర్జాతీయ క్రికెట్లో మార్మోగు తోంది. కేవలం 14 ఏళ్ల వయసులోనే తన అసాధారణ బ్యాటింగ్‌తో ప్రపంచ రికార్డులను బద్దలు కొడుతూ అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాడు వైభవ్ సూర్యవంశీ. తాజాగా యూత్ వన్డే క్రికెట్‌లో వేగవంతమైన సెంచరీ నమోదు చేసి చరిత్ర సృష్టించాడు. వివరాల్లోకి వెళితే, శనివారం ఇంగ్లండ్‌లోని వోర్సెస్టర్ వేదికగా ఇంగ్లండ్ అండర్ 19 జట్టుతో జరిగిన నాలుగో యూత్ వన్డేలో వైభవ్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 52 బంతుల్లోనే శతకం పూర్తి చేసి, యూత్ వన్డేల్లో అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఈ క్రమంలో పాకిస్థాన్‌కు చెందిన కమ్రాన్ గులామ్ (53 బంతులు) పేరిట ఉన్న రికార్డును వైభవ్ బద్దలు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో మొత్తం 78 బంతులు ఎదుర్కొన్న వైభవ్, 13 ఫోర్లు, 10 సిక్సర్లతో 143 పరుగులు చేసి బెన్ మేయస్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఈ సిరీస్ ఆసాంతం వైభవ్ అద్భుత ఫామ్‌లో కొనసాగుతున్నాడు. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌లలో 306 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇదే సిరీస్‌లోని మూడో వన్డేలో కేవలం 31 బంతుల్లోనే 9 సిక్సర్లతో 86 పరుగులు సాధించి తన విధ్వంసకర ఆటతీరును ప్రదర్శించాడు.

## కెప్టెన్‌గా గిల్ చరిత్రాత్మక ప్రదర్శన..
## రెండో ఇన్నింగ్స్‌లోనూ సెంచరీతో అరుదైన రికార్డు!

* **ఇంగ్లండ్‌తో రెండో టెస్టులో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అద్భుత ప్రదర్శన**
* **రెండు ఇన్నింగ్స్‌లలోనూ సెంచరీలు సాధించిన మూడో భారత కెప్టెన్‌గా రికార్డు**
* **తొలి ఇన్నింగ్స్‌లో 269, రెండో ఇన్నింగ్స్‌లో 100 పరుగులతో అజేయంగా గిల్**
* **రెండో ఇన్నింగ్స్‌లో రాహుల్, పంత్ అర్ధశతకాలతో భారత్ పటిష్టం**
* **నాలుగో రోజు టీ విరామానికి 484 పరుగుల భారీ ఆధిక్యంలో టీమిండియా**



భారత క్రికెట్ జట్టు నూతన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చారిత్రాత్మక ప్రదర్శనతో అదరగొట్టాడు. ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లలోనూ శతకాలు బాది అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీతో కదం తొక్కిన గిల్, రెండో ఇన్నింగ్స్‌లోనూ సెంచరీ పూర్తి చేసుకుని జట్టును పటిష్ట స్థితిలో నిలబెట్టాడు. ఈ ఘనత సాధించిన భారత కెప్టెన్లలో సునీల్ గవాస్కర్, విరాట్ కోహ్లీల తర్వాత మూడో ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు.

### గిల్ అద్వితీయ ప్రదర్శన

తొలి ఇన్నింగ్స్‌లో 269 పరుగుల భారీ స్కోరుతో భారత జట్టుకు వెన్నెముకగా నిలిచిన శుభ్‌మన్ గిల్, అదే జోరును రెండో ఇన్నింగ్స్‌లోనూ కొనసాగించాడు. నాలుగో రోజు ఆటలో అద్భుతంగా ఆడి 130 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 100 పరుగులు పూర్తి చేసుకుని క్రీజులో కొనసాగుతున్నాడు. కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించిన తొలి రెండు టెస్టుల్లోనే మూడు సెంచరీలు నమోదు చేసిన రెండో ఆటగాడిగా (తొలి స్థానంలో విరాట్ కోహ్లీ) కూడా గిల్ రికార్డు సృష్టించాడు. అంతేకాదు, తొలి ఇన్నింగ్స్ లో డబుల్ సెంచరీ, రెండో ఇన్నింగ్స్ లో సెంచరీ సాధించిన ఆటగాళ్ల క్లబ్ లో కూడా గిల్ స్థానం సంపాదించాడు.


### పటిష్ట స్థితిలో భారత్

గిల్ శతకానికి తోడు, రెండో ఇన్నింగ్స్‌లో ఇతర బ్యాటర్లు కూడా రాణించడంతో భారత్ భారీ ఆధిక్యం దిశగా దూసుకెళ్లింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (28) వేగంగా ఆడి శుభారంభం అందించగా, కేఎల్ రాహుల్ (55) బాధ్యతాయుతమైన అర్ధశతకంతో ఆకట్టుకున్నాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన వికెట్ కీపర్ రిషభ్ పంత్ తనదైన శైలిలో చెలరేగి కేవలం 58 బంతుల్లోనే 8 ఫోర్లు, 3 సిక్సర్లతో 65 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. నాలుగో రోజు టీ విరామ సమయానికి భారత్ 4 వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసింది. రవీంద్ర జడేజా (25) గిల్‌తో కలిసి క్రీజులో ఉన్నాడు. దీంతో భారత్‌కు మొత్తం 484 పరుగుల భారీ ఆధిక్యం లభించింది.

### తొలి ఇన్నింగ్స్ కథనం

అంతకుముందు, ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ బౌలింగ్ ఎంచుకోగా, భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగుల భారీ స్కోరు సాధించింది. గిల్ (269) డబుల్ సెంచరీకి తోడు యశస్వి జైస్వాల్ (87), రవీంద్ర జడేజా (89) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. అనంతరం బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్, భారత బౌలర్ల ధాటికి తడబడింది. అయితే, హ్యారీ బ్రూక్ (158), వికెట్ కీపర్ జేమీ స్మిత్ (184 నాటౌట్) అద్భుత శతకాలతో పోరాడటంతో 407 పరుగులు చేయగలిగింది. భారత బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 6 వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించగా, ఆకాశ్ దీప్ 4 వికెట్లు పడగొట్టాడు.

## ఐశ్వర్యారాయ్‌తో విడాకులంటూ ప్రచారం..
## స్పందించిన అభిషేక్ బచ్చన్



ముంబయి: బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్, నటి ఐశ్వర్యారాయ్ విడిపోతున్నారంటూ కొంతకాలంగా సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగా అభిషేక్ బచ్చన్ పరోక్షంగా స్పందించారు. సోషల్‌మీడియా ప్రచారాలకు తాము అంతగా ప్రాధాన్యం ఇవ్వమన్నారు. ఆన్‌లైన్ వేదికగా వచ్చే పోస్టులు, కామెంట్స్ తమపై ప్రభావం చూపించవన్నారు. ''వర్క్‌కు సంబంధించిన చాలా విషయాల గురించి మా కుటుంబమంతా చర్చించుకుంటాం. అలా అని దానికే ప్రాధాన్యం ఇవ్వం. వేరే విషయాల గురించీ మేము మాట్లాడుకుంటాం. సినీ రంగానికి చెందిన కుటుంబంలో పుట్టి పెరిగాను. దానివల్ల ఎలాంటి విషయాలను సీరియస్‌గా తీసుకోవాలి, ఎలాంటి విషయాలను వదిలేయాలనే దానిపై నాకంటూ ఒక అవగాహన ఉంది. సోషల్‌మీడియాలో వచ్చే వార్తలు నాపై ఏరకంగానూ ప్రభావం చూపించవు. మరో విషయం ఏమిటంటే.. మా అమ్మ, నా భార్య బయట ప్రపంచం చేసే వ్యాఖ్యలను మా కుటుంబంలోకి తీసుకురారు'' అని అభిషేక్ బచ్చన్ తెలిపారు. తమ కుటుంబమంతా సంతోషంగా జీవిస్తున్నట్లు వెల్లడించారు. 1995లో స్విట్జర్లాండ్‌లో తాను మొదటిసారి ఐశ్వర్యను కలిశానని చెప్పారు. ''మా నాన్న నటించిన ఓ సినిమా షూట్ కోసం స్విట్జర్లాండ్ వెళ్లినప్పుడు.. బాబీదేవోల్ వల్ల అక్కడ ఐశ్వర్యను కలిశా. బాబీదేవోల్, ఐశ్వర్య ఓ సినిమా షూట్ కోసం అక్కడికి వచ్చారు. మేమంతా కలిసి డిన్నర్‌కు వెళ్లాం. ఆ సమయంలో ఆమెతో చాలా విషయాలు మాట్లాడాను. అయితే నా మాటలు తనకు సరిగ్గా అర్థం కాలేదని చాలా కాలం తర్వాత ఆమె నాతో చెప్పింది'' అని అన్నారు.

# సినిమా

## రామాయణ @రూ.1,600 కోట్లు!

ప్రస్తుతం మోస్ట్ అవైటెడ్ చిత్రాల్లో రామాయణ ఒకటి. రణబీర్ కపూర్ రాముడిగా, సీతగా సౌత్ బ్యూటీ సాయి పల్లవి, యష్ రావణుడి పాత్రలో నటిస్తుండగా.. సన్నీ డియోల్ హనుమంతుడిగా కనిపించనున్నాడు. డైరెక్టర్ నితేశ్ తివారీ తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ మూవీపై మరింత హైప్ క్రియేట్ చేసింది. అయితే ఈ చిత్రాన్ని రూ.1,600 కోట్ల భారీ బడ్జెట్ తో రూపొందిస్తున్నారని సినీ సర్కిర్‌లో టాక్ వినిపిస్తోంది. ఫస్ట్ పార్ట్ రూ.900 కోట్లతో రానుందని.. రెండోది రూ.700 కోట్లని సమాచారం. దీనికోసం మేకర్స్ ఇప్పటికే ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టించారట. మొదటి భాగం కోసం ఎక్కువ సెట్స్ వేస్తారని అందుకే పార్ట్ 2 కంటే దాని బడ్జెట్ ఎక్కువని బాలీవుడ్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. సెకండ్‌పార్ట్‌లో కేవలం యాక్షన్ సీన్స్ మాత్రమే మిగిలి ఉన్నాయట. ఈ బడ్జెట్ నిజమైతే అత్యంత ఖరీదైన భారతీయ చిత్రంగా 'రామాయణ' చరిత్ర సృష్టిస్తుంది. వచ్చే ఏడాది దీపావళికి ఈ సినిమా ఫస్ట్ పార్ట్ రిలీజ్ చేయనున్నారు.





## మీకెందుకు!




తమిళంలో 2005లో విడుదలైన కండనాళ్ మొదల్ చిత్రంతో తెరంగేట్రం చేసిన నటి రెజీనా. ఆ తర్వాత అసుర చిత్రం మంచి పేరు తెచ్చిపెట్టినా, శివకార్తీకేయన్‌కు జంటగా నటించిన కేడీబిల్లా కిల్లాడి రంగా చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్నారు. ఆ తరువాత తెలుగు, కన్నడం భాషల్లోనూ పలు విజయవంతమైన చిత్రాల్లో నటించారు. అయితే కొంత కాలంగా సరైన అవకాశాలు రావడం లేదనే చెప్పాలి. దీంతో ప్రత్యేక పాటల్లో నటించడంతోపాటు ప్రతినాయకి పాత్రల్లో నటించడానికి సై అన్నారు. అదే సమయంలో వెబ్ సిరీస్‌లోనూ నటించడం ప్రారంభించారు. ఇలా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటున్న రెజీనా చాలా బోల్డ్ నటి అనే ముద్ర వేసుకున్నారు. అందాలారబోతకు నో చెప్పని ఈ భామ వయసు 34 సంవత్సరాలు. ఇటీవల ఒక భేటీలో 34 ఏళ్లు వచ్చాయి. పెళ్లెప్పుడు చేసుకుంటారన్న ప్రశ్నకు ముక్కు సూటిగా బదులిచ్చిన రెజీనా పెళ్లెప్పుడు చేసుకుంటావని తన తల్లే అడగదని, మీరెందుకు అడుగుతున్నారు? మీకెందుకు అంటూ ఫైర్ అయ్యింది. దీంతో నెటిజన్లు ఈ అమ్మడిపై రకరకాల ట్రోల్స్ చేస్తున్నారు. అసలు పెళ్లి చేసుకుంటారా? లేక అవివాహితగానే ఉండిపోతారా? అంటూ కామెంట్స్ పెడుతున్నారు.



**నిధి అగర్వాల్ ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక అందమైన చిత్రాన్ని పోస్ట్ చేసింది, అక్కడ ఆమె పాస్టెల్-రంగు ఎంబ్రాయిడరీ చీరలో అందంగా కనిపించింది. ఆమె మృదువైన కర్ల్స్, సూక్ష్మమైన మేకప్ మరియు స్టేట్‌మెంట్ చెవిపోగులు లుక్ యొక్క చక్కదనాన్ని పెంచాయి.**

## సైఫ్ అలీఖాన్ చేజారిన
## రూ. 15 వేల కోట్ల ఆస్తి




**భోపాల్:** బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ కు రూ. 15 వేల కోట్ల ఆస్తులు చేజారాయి. పటౌడీ నవాబు కుటుంబానికి చెందిన సైఫ్ అలీ ఖాన్ కు మధ్యప్రదేశ్ హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. భోపాల్‌లోని ఆయన పూర్వీకులకు చెందిన ఆస్తుల కేసులో ఆయనకు వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. ఈ ఆస్తులను 'శత్రు ఆస్తి'గా పరిగణిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ సైఫ్ కుటుంబం దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. 25 ఏళ్లుగా ఈ కేసుపై న్యాయపోరాటం జరుగుతుండగా, తాజా తీర్పుతో సైఫ్ కుటుంబం ఆశలు సన్నగిల్లినట్లయింది. భోపాల్ చివరి నవాబు హమీద్ ఉల్లా ఖాన్ పెద్ద కుమార్తె, అసలు వారసురాలైన అబిదా సుల్తాన్ (సైఫ్ ముత్తవ్వ) దేశ విభజన తర్వాత పాకిస్థాన్‌కు వలస వెళ్లి అక్కడి పౌరసత్వం స్వీకరించారు. దీనితో, 1968 నాటి 'శత్రు ఆస్తుల చట్టం' ప్రకారం ఆమెకు చెందాల్సిన ఆస్తులను అప్పటి కేంద్ర ప్రభుత్వం వర్గీకరించింది. శత్రు దేశాల పౌరసత్వం స్వీకరించిన వారి ఆస్తులు ఈ చట్టం కింద ప్రభుత్వపరం అవుతాయి. నవాబు రెండో కుమార్తె సాజిదా సుల్తాన్ (సైఫ్ అలీ ఖాన్ నాయనమ్మ) భారతదేశంలోనే ఉండిపోయారని, కాబట్టి వారసత్వం ఆమెకే చెందుతుందని సైఫ్ కుటుంబం వాదిస్తోంది. ఈ వివాదంలో నూర్ ఉస్‌సబా ప్యాలెస్, ఫ్లాగ్ స్టాఫ్ హౌస్, అహ్మదాబాద్ ప్యాలెస్ వంటి అత్యంత విలువైన, చారిత్రక భవనాలు కూడా ఉన్నాయి. నవాబు వ్యక్తిగత ఆస్తులు కూడా రాచరిక వారసత్వంలో భాగమేనన్న వాదనకు హైకోర్టు ఆమోదం తెలిపింది. ఈ ఆస్తులు ప్రభుత్వానికే చెందుతాయంటూ తీర్పు వెల్లడించింది.



Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net
Mobile No. 98660 19778, 89789 60131.